


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

RNI : TELTEL/2021/80267

సంపుటి: 5 సంచిక: 318, పేజీలు - 08

శుక్రవారం, మే 8, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD











# మానేపల్లి ఇన్‌ఫ్రా భూ బాగోతం బట్టబయలు

▶ జీవో 58, 59 పేరుతో భారీ భూదోపిడి.? ▶ తుర్కాయంజాల్‌లో మానేపల్లి ఇన్‌ఫ్రా భూ బాగోతంపై తీవ్ర ఆరోపణలు ▶ భూ కబ్జాకు సహకరించిన రెవిన్యూ, హెచ్ఎండిఏ, రేరా అధికారులు


Whereas, the Second Party herein who was in occupation of the Government land situated at Sy.No. 212 Premises No. SY.NO.212 Locality KAMMAGUDA to an extent of 5239.5 square yards in village THURKAYAMJAL Mandal HAYATHNAGAR District RANGA REDDY (More fully described in the schedule) has applied and approached the Government of Telangana seeking regularisation of the encroachment under his/her occupation in terms of the said G.O.

Whereas, the committee constituted under the said G.O. has examined the application of the Second Party and has accorded its approval to regularize the occupation of the land mentioned in the schedule on payment of basic value as per rates prescribed in the aforesaid G.O. and the same has been intimated to the 2nd party.

Whereas, the Second Party in pursuance of the said intimation, has paid a sum of RS.41,91,000/- ( FOURTY ONE LAKH NINETY ONE THOUSAND RUPEES ONLY ) in favour of Government of Telangana in accordance with the pattern prescribed in the said G.O.

Issued Under RTI ACT

Dy. Collector & Tahsildar
HayathNagar, R.R.Dist.

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సమాజంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవడం దాని తర్వాత కావలసిన అవినీతి అక్రమాలు చేస్తూ వైట్ కలర్ ఎగరేయడం కొంతమందికి వెన్నుతో పెట్టిన విద్యగా మారింది దానితో పాటు భూ దందాలకు ఇప్పుడు తెరలేసింది కేసీఆర్ ప్రభుత్వం పేదల కోసం తెచ్చిన జీవో 58 59 భూ బకాసురులకు కాసుల పంటను కురిపిస్తోంది. ప్రభుత్వ భూమిలో ఏదో చిన్నపాటి గుడిసె వేసుకొని ఉన్న వాళ్ళ కోసం అధికారుల నుండి ఇబ్బందులు కలగకుండా కేసీఆర్ కేటీఆర్ ఆలోచించి జీవో 58,59 తెచ్చారు. కానీ దానిని కూడా అవినీతి అధికారులు పక్కదారి పట్టించి భూ బకాసురులకు ఎకరాలలో రిజిస్ట్రేషన్ చేయడం దానిని వాళ్లు సొంతానికి వినియోగించుకోకుండా ఏకంగా హై రైజ్ అపార్ట్మెంట్లు నిర్మాణాలు చేయడం దానికి రేరా హెచ్ఎండిఏ అధికారులు అనుమతులు ఇవ్వడం చూస్తుంటే ఎన్ని కోట్ల లంచాలు చేతులు మారాయో అర్థం చేసుకోవచ్చు. పేదల ఇళ్ల కోసం ప్రభుత్వం అమలు చేసిన జీవో నెంబర్ 58, 59లను అడ్డం పెట్టుకుని కొందరు "వైట్ కాలర్" దొంగలు కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారన్న ఆరోపణలు రంగారెడ్డి జిల్లాలో కలకలం రేపుతున్నాయి. తుర్కాయంజాల్ పరిధిలో మానేపల్లి ఇన్‌ఫ్రా పేరుతో జరిగిన భూ వ్యవహారం ఇప్పుడు అధికార వర్గాల్లోనే కాక స్థానిక ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పేదలకు కేవలం నివాస హక్కులు కల్పించేందుకు రూపొందించిన జీవో 58, 59లను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికారులతో కుమ్మక్కై కోట్ల రూపాయల భూ దందాకు వేదికగా మార్చారని స్థానికులు మండిపడుతున్నారు. దాదాపు "200 గజాల లోపు మాత్రమే పేదలకు కేటాయించాల్సిన ప్రభుత్వ భూమి ఎకరాలకు ఎకరాలు ఎలా ప్రైవేట్ వ్యక్తుల చేతికి వెళ్లింది.? దాని వెనక ఉన్న అధికారులు ఎవరు.? ఏ రాజకీయ నాయకుల అనుసైగల్లో ఈ వ్యవహారం జరిగింది.? అనే ప్రశ్న ఇప్పుడు ప్రజల్లో ఉధృతంగా వినిపిస్తోంది.

## ఆర్డీవో నివేదికలో అసలు నిజాలు బట్టబయలు.?

మానేపల్లి ఇన్‌ఫ్రా భూ వ్యవహారంపై "ప్రజాప్రశ్న" దినపత్రికలో వరుస కథనాలు రావడంతో పాటు సామాజికవేత్త బాబా గౌడ్ ఫిర్యాదు మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయి విచారణ చేసి రిపోర్ట్ సమర్పించాలని రంగారెడ్డి ఆర్డీవో కు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ నివేదికలో


mee seva
మీ సేవ
Document No. 5898 of 2016
TS00AA

Application No APLRRD15012000526

Whereas, the Second Party herein who was in occupation of the Government land situated at Sy.No. 212 Premises No. SY.NO.212 Locality KAMMAGUDA to an extent of 5239.5 square yards in village THURKAYAMJAL Mandal HAYATHNAGAR District RANGA REDDY (More fully described in the schedule) has applied and approached the Government of Telangana seeking regularisation of the encroachment under his/her occupation in terms of the said G.O.

Whereas, the committee constituted under the said G.O. has examined the application of the Second Party and has accorded its approval to regularize the occupation of the land mentioned in the schedule on payment of basic value as per rates prescribed in the aforesaid G.O. and the same has been intimated to the 2nd party.

Whereas, the Second Party in pursuance of the said intimation, has paid a sum of RS.41,91,600/- ( FOURTY ONE LAKH NINETY ONE THOUSAND SIX HUNDRED RUPEES ONLY ) in favour of Government of Telangana in accordance with the pattern prescribed in the said G.O.

Issued Under RTI ACT

Dy. Collector & Tahsildar
HayathNagar, R.R.Dist.

సమర్పించిన పలు కీలక అంశాలు బయటపడినట్లు సమాచారం. ప్రభుత్వ భూమిని అనుమానాస్పద రీతిలో ఆక్రమించి, తర్వాత జీవో 58, 59 కింద క్రమబద్ధీకరణ పేరుతో చట్టబద్ధం చేసే ప్రయత్నాలు జరిగినట్లు నివేదికలో ప్రస్తావించారనే వార్తలు వినిపిస్తున్నాయి. జీవో 58,59 పరిధిలో అంత భూమి చేయడం ఇప్పటివరకు ఎక్కడ జరగలేదని అంత భూమి పేదల కోసం కేటాయించాలి అన్నట్లు కూడా ఎక్కడ లేదని, కేవలం నివాసం కోసం మాత్రమే కేటాయించాలని ఇంత భూమి ఎలా కేటాయించారో అర్థం కాని పరిస్థితి ఉన్నట్లు ఆర్డిఓ రిపోర్టులో వెల్లడించినట్లు సమాచారం. అంతేకాదు, ఆ భూములను వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని దానికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అనుమతి ఇవ్వాలని ఆర్డీవో జిల్లా కలెక్టర్‌కు స్పష్టంగా సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ


Whereas, the Second Party herein who was in occupation of the Government land situated at Sy.No. 212 Premises No. SY.NO.212 Locality KAMMAGUDA to an extent of 5046 square yards in village THURKAYAMJAL Mandal HAYATHNAGAR District RANGA REDDY (More fully described in the schedule) has applied and approached the Government of Telangana seeking regularisation of the encroachment under his/her occupation in terms of the said G.O.

Whereas, the committee constituted under the said G.O. has examined the application of the Second Party and has accorded its approval to regularize the occupation of the land mentioned in the schedule on payment of basic value as per rates prescribed in the aforesaid G.O. and the same has been intimated to the 2nd party.

Whereas, the Second Party in pursuance of the said intimation, has paid a sum of RS.40,36,800/- ( FOURTY LAKH THIRTY SIX THOUSAND EIGHT HUNDRED RUPEES ONLY ) in favour of Government of Telangana in accordance with the pattern prescribed in the said G.O.

Received.

Issued Under RTI ACT

29/08/16

Dy. Collector & Tahsildar
HayathNagar, R.R.Dist.

ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

## కలెక్టర్ నిర్లక్ష్యమే భూ కబ్జాలకు కారణమా.?

ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నా రంగారెడ్డి జిల్లా యంత్రాంగం మౌనంగా ఉండటం వెనుక భారీ స్థాయిలో రాజకీయ, అధికార ఒత్తిళ్లు ఉన్నాయా.? లేక లంచాలే భారీగా అందాయా.? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఎమ్మార్వో, ఆర్డీవో నివేదిక ఇచ్చినా చర్యలు లేకపోవడం దేనికి సంకేతం.? అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పేదలకు ఇచ్చే భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీలకు వదిలేస్తే సాధారణ ప్రజలకు న్యాయం ఎక్కడ.?" అని సామాజికవేత్త బాబా గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ కార్యాలయం స్పందించకపోవడంతో భూ కబ్జాదారులు మరింత రెచ్చిపోతున్నారని ఆరోపిస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో భారీగా ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నాయని వాటిని రక్షించుకోవలసిన అవసరం రెవిన్యూ అధికారులది, కలెక్టర్ దే అన్నారు.

## ఎవరికెంత లంచం.?

మానేపల్లి ఇన్‌ఫ్రా పేరుతో ప్రభుత్వ భూమి దోపిడి వ్యవహారంలో రెవెన్యూ శాఖలోని కొందరు అధికారులు, మధ్యవర్తులు, రాజకీయ నేతల పాత్రపై కూడా తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "200 గజాల లోపే కేటాయించాలని నిబంధన ఉన్న చోట ఎకరాల కేటాయింపులు జరగాలంటే ఎంత స్థాయిలో డబ్బులు చేతులు మారి ఉంటాయి.? అని


ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
03 Apr 2025 - Page 8
https://epaper.prajaprashna.com/clip/45347

మానేపల్లి భూ మాయాజాలం

(కథనం-1)

- ఆసైన్డ్ భూమిలో హై రైజ్ అపార్ట్మెంట్లు
- ప్రభుత్వ స్థలాల్లో కబ్జాదారులకు అనుమతి ఇచ్చిన హెచ్ఎండిఏ
- జీవో నెంబర్ 58, 59 నిబంధనలను తుంగలో తొక్కిన అధికారులు
- జీవో 58, 59 పేదల కోసమా.? కబ్జారాయుళ్ల కోసమా.?

ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. స్థలం కేటాయింపు, ఫైళ్ల కదలికల నుంచి సర్వే రికార్డుల మార్పుల వరకు ప్రతి దశలో భారీగా అవినీతి జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమిని ప్రైవేట్ ఆస్తిగా మార్చే ఈ వ్యవహారం వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరు.? అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. దీనిపై పూర్తిస్థాయిలో ఏసీబీ విజిలెన్స్ అధికారులచే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విచారణ చేసి సహకరించిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేసి ఉద్యోగం నుండి తొలగించాలని బాబాగౌడ్ డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ భూమి రక్షణ ఎక్కడ.?

జీవో 58, 59 అసలు ఉద్దేశం నిరుపేదలకు నివాస భద్రత కల్పించడం. కానీ అదే జీవోలను కొందరు భూదందా ముఠాలు అక్రమ సంపాదనకు వాడుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకే మచ్చగా మారిందని సామాజిక వర్గాలు అంటున్నాయి. తుర్కాయంజాల్‌లో మానేపల్లి ఇన్‌ఫ్రా పేరుతో జరుగుతున్న ఈ భూ దందా వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉన్నతస్థాయి విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, బాధ్యులైన అధికారులపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పేదల కోసం ఉన్న జీవోలను పెద్దల దోపిడీ గా మారనివ్వొద్దు అంటూ బాబా గౌడ్ ప్రభుత్వానికి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి సూచించారు.

# పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రద్దు

**- శాసనసభను రద్దు చేసిన గవర్నర్ ఆర్.ఎన్. రవి**

కోల్కతా (ప్రశ్న న్యూస్) పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం రాజీనామా చేయడానికి టీఎంసీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిరాకరించిన నేపథ్యంలో ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి గురువారం కీలక నిర్ణయం తీసుకున్నారు. మమతా బెనర్జీ నేతృత్వంలోని పశ్చిమ బెంగాల్ మంత్రివర్గాన్ని రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇటీవల వెలువడిన ఫలితాల్లో బీజేపీ 200కు పైగా స్థానాల్లో విజయం సాధించి మెజార్టీ మార్కును అధిగమించింది. ఇక గత 3 పర్యాయాలుగా పశ్చిమ బెంగాల్‌లో అధికారంలో ఉన్న టీఎంసీ పార్టీ ఘోర పరాభవానికి గురైన సంగతి తెలిసిందే. అయితే కేంద్ర ఎన్నికల సంఘం, బీజేపీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర ఆరోపణలు గుప్పించిన దీదీ తన ముఖ్యమంత్రి పదవికి

3లో..



## మొండి ప్రభుత్వాలు దిగిరావాలంటే జగమొండిగా ఉండాల్సిందే

**- ప్రజలకు నిజాలు చెప్పే దమ్ము కాంగ్రెస్‌కు లేదన్న కవిత**

3లో..



# ఫైళ్లలో కాదు.. క్షేత్రస్థాయిలో మార్పు రావాలి

**- కలెక్టర్లకు సీఎం చంద్రబాబు మిషన్**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో కలెక్టర్ల పాత్ర అత్యంత కీలకమని, కేవలం కార్యాలయాల్లో ఫైళ్ల కదలికలు మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు కనిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశం లో ఆయన మాట్లాడారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అనేది ప్రభుత్వం ప్రధాన సూత్రమని, ప్రతి అధికారి జవాబుదారీతనంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా, పారదర్శకంగా అందినప్పుడే నిజమైన

3లో..



# మొండి ప్రభుత్వాలు దిగిరావాలంటే జగమొండిగా ఉండాల్సిందే

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఫార్మా సిటీ రైతుల పక్షాన రణం చేస్తామని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. ఫార్మా సిటీ కోసం సేకరించిన భూములను వెంటనే రైతులకు తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో "ఫార్మా సిటీలో ఏం జరుగుతోంది" అంశంపై గురువారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫార్మా సిటీ భూసేకరణ కోసం తెచ్చిన జీవో 31 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫార్మా సిటీ, ఫ్యూచర్ సిటీ పేరుతో రైతులను ఆగం చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఫార్మాసిటీ భూముల విషయంలో గత ప్రభుత్వం నిసిగ్గుగా అబద్దాలు చెబితే అవే అబద్దాలను ఈ ప్రభుత్వం కొనసాగిస్తుందని మండిపడ్డారు. నిజం చెప్పే దమ్ము ఈ ప్రభుత్వాలకు లేదన్నారు. ఫార్మా సిటీ భూముల విషయంలో తెలంగాణ రక్షణ సేనయే ముందుండి బాధితుల తరపున కొట్లాడుతుందని చెప్పారు. ప్రశ్నించటం, పోరాడటం, పరిష్కరించటం అనే విధానంతో తాము ముందుకు వెళ్తున్నామని, ఫార్మా సిటీ బాధిత రైతుల సమస్య పరిష్కరించే వరకు కొట్లాడుతామని టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

## రైతుల భూములు తిరిగి ఇచ్చేయాలి

ఫార్మాసిటీ కోసం సేకరించిన భూములను రైతులకు వెంటనే ఇచ్చేయాలని టీఆర్ఎస్ అధినేత కవిత అన్నారు. రైతుల అంగీకారం లేకుండానే వారి భూములను సేకరించారని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఫార్మాసిటీ లో భూముల సేకరణ కోసం జీవో 31ను తీసుకొచ్చిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ జీవోను రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక రైతుల మోసం చేస్తుందన్నారు. జీవో 31 రద్దు చేయకపోగా ఫ్యూచర్ సిటీ పేరుతో భూ సేకరణను 13,500 ఎకరాల నుంచి 30 వేల ఎకరాలు చేశారన్నారు. గత ప్రభుత్వం నిసిగ్గుగా ఫార్మాసిటీ కోసం 13 వేల 5 వందల ఎకరాలు సేకరించినట్లు ప్రకటించిందని గుర్తు చేశారు. కానీ దాంట్లో కందుకూరు మండలంలో 3500 ఎకరాలు, యాచారం మండలంలో 6500 ఎకరాలు అసైన్డ్ భూమే ఉందని కవిత చెప్పారు. వాటికి సంబంధించి కోర్టులో స్టే ఉన్న సరే బీఆర్ఎస్ ప్రభుత్వం లెక్కచేయలేదని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు చెబుతూ కోర్టును, ప్రజలను మోసం చేస్తుందన్నారు. కోర్టులో ఫార్మా సిటీ కొనసాగిస్తామని చెబుతూ, బయట మాత్రం రేవంత్ సర్కార్ ఫ్యూచర్ సిటీ కోసం ఈ భూముల సేకరణ మొదలు పెట్టిందని విమర్శించారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు అన్యాయం జరగనిచ్చేది లేదని టీఆర్ఎస్ అధినేత కవిత తేల్చిచెప్పారు.

## ప్రశ్నించటం, పోరాడటం, పరిష్కరించడం మా విధానం

మన సమస్యలు తీరాలంటే పోరాటమే శరణ్యమని టీఆర్ఎస్ అధినేత కవిత అన్నారు. వేరే పార్టీల సంగతి ఎలా ఉన్న సరే తాము మాత్రం ఫార్మా సిటీ రైతుల కోసం ముందుండి కొట్లాడతామని చెప్పారు. ప్రశ్నించటం, పోరాడటం, పరిష్కరించడం తమ విధానమని చెప్పారు. వెలుగుమట్లలో సమస్య పరిష్కరమయ్యే వరకు నిరాహార దీక్షకు కూర్చోవడంతోనే బాధితులకు న్యాయం జరిగిందన్నారు. మొండి ప్రభుత్వాలు దిగిరావాలంటే జగమొండిగా ఉండాల్సిందేనని కవిత స్పష్టం చేశారు. రైతులకు న్యాయం జరగాలంటే ఏం చేయాలో కలిసి కట్టుగా నిర్ణయం తీసుకోని ముందుకు వెళ్దామన్నారు. మనం గట్టిగా కొట్లాడకపోవటంతోనే కోర్టులో స్టే ఉన్న కూడా ఈ ప్రభుత్వాలు లెక్క చేయడం లేదని చెప్పారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు పోరాటం కొనసాగిద్దామని టీఆర్ఎస్ అధినేత కవిత సూచించారు.

## ఫ్యూచర్ సిటీ అంత మోసం

ఫ్యూచర్ సిటీ పేరుతో రేవంత్ సర్కార్ ప్రజలందరినీ మోసం చేస్తోందని కవిత ఆరోపించారు. బుల్లెట్ ట్రైన్ వస్తోందని, 6 లక్షల కోట్ల ఎంఓయూలు, డేటా సెంటర్లు అంటూ అబద్దాల పునాదుల మీద ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేయాలనుకుంటున్నారని చెప్పారు. డేటా సెంటర్ల పేరుతో ప్రజలను కాలుష్యం కోరల్లోకి నెట్టేస్తారా అని ప్రశ్నించారు. డేటా సెంటర్ల ద్వారా వచ్చే శబ్దానికి పక్షులు బతికే పరిస్థితి ఉండదని, అమెరికా లాంటి దేశాలు డేటా సెంటర్లు పెట్టడం లేదని చెప్పుకొచ్చారు. వాటి కారణంగా వచ్చే నష్టాన్ని ఇప్పటి వరకు ఎవరు అంచనా వేయలేదన్నారు. ఎకరాకు రూ.8 లక్షల పరిహారం మాత్రమే ఇస్తామని అంటే వారి బతుకుదెరువు పరిస్థితి ఏమిటని కవిత ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీపై ఫోకస్ పెడితే హైదరాబాద్ కోర్ సిటీ దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం ఈ ప్రయత్నాన్ని విరమించుకోవాలని టీఆర్ఎస్ అధినేత కవిత సూచించారు.

## పంట కొనుగోళ్లు ఎత్తివేసేందుకు మంత్రుల కమిటీ

రైతులు పండించిన పంటను కొనుగోలు చేయకుండా ఎత్తివేసే ప్రయత్నాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని టీఆర్ఎస్ అధినేత కవిత అన్నారు. మొన్నటి కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకొని ఆ విషయం కూడా బయటికి చెప్పలేదన్నారు. గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడున్న కాంగ్రెస్ ఏ ప్రభుత్వం కూడా ప్రజలకు నిజాలు చెప్పటం లేదన్నారు. అసలు ప్రభుత్వాలు నిజాలు చెప్పలేని పరిస్థితిలో ఎందుకు ఉన్నాయో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫార్మా సిటీ, ఫ్యూచర్ సిటీ సహా చాలా అంశాల్లో ప్రభుత్వం అబద్దాలు చెబుతుందన్నారు. ఇటీవల జరిగిన కేబినెట్ మీటింగ్ లో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటి వెంట రైతులు పండించే ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితి లేదన్న మాటలు వచ్చాయన్నారు. కానీ ఈ విషయాన్ని ఏ మీడియా రాయలేదని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి పంట కొనుగోళ్లు ఉండవన్నారు. అందుకోసం ముగ్గురు మంత్రులతో రేవంత్ రెడ్డి కమిటీ వేశారని కవిత చెప్పారు. ఆ కమిటీ ఈ ఏడాది రైతుల పంట కొనుగోలు చేయాలని సూచించిందని కానీ వచ్చే ఏడాది నుంచి పంట కొనుగోళ్లు ఉండవన్నారు. చాలా విషయాల్లో ప్రభుత్వం ఇదే విధంగా మోసాలకు పాల్పడుతుందని ప్రజలకు నిజాలు చెప్పే దమ్ము లేదా అని కవిత పశ్నించారు.

# విద్యా శాఖ మొత్తానికీ ఒకే డ్యాష్‌బోర్డు

### - మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన



అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్ర విద్యాశాఖ మొత్తాన్ని ఒకే గొడుగు కిందకు తీసుకొస్తూ, ఒకే డ్యాష్‌బోర్డును రూపొందించబోతున్నట్టు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు అన్ని విభాగాల పనితీరును దీని ద్వారా పర్యవేక్షించనున్నట్టు తెలిపారు. అమరావతి సచివాలయంలో జరుగుతున్న 7వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన ఈ విషయం వెల్లడించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ "విద్యాశాఖకు సంబంధించి ఒక సమగ్రమైన కేపీఐ (కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్) డ్యాష్‌బోర్డును రూపొందించాం. విద్యార్థుల హాజరు, డ్రాపవుట్లు, మధ్యాహ్న భోజనం వంటి కీలక అంశాలను ఇందులో పొందుపరిచాం. నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో ఈ డ్యాష్‌బోర్డు కలెక్టర్లకు ఎంతగానో ఉపయోగపడుతుంది" అని వివరించారు. 'డెమాక్రటైజేషన్ ఆఫ్ డేటా' తమ లక్ష్యమని, త్వరలోనే ఈ డ్యాష్‌బోర్డును ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ఉత్తమ విధానాలు (బెస్ట్ ప్రాక్టీసెస్) అమలు చేసేందుకు జిల్లాల కలెక్టర్లను మెంటార్లుగా నియమిస్తామని ప్రకటించారు. ఇందులో భాగంగా, స్కూళ్లలో స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుకు మెంటార్‌గా కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్‌ను నియమిస్తున్నట్టు తెలిపారు. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ నిర్ణయాలు స్పష్టం చేస్తున్నాయి.

# కరీంనగర్‌లో రణరంగం

### - కరీంనగర్‌లో బీజేపీ శ్రేణుల విధ్వంసం
### - గంగుల క్యాంప్ ఆఫీస్‌పై దాడి
### - బండిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో నేతల మాటలు శృతి మించుతున్నాయి. ఈ మాటల మంటలు కారణంగానే కరీంనగర్‌లో ఉద్రికత పరిస్థితులు నెలకొన్నాయి. బండి సంజయ్, కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డి మధ్య మాటల తూటాలు, సవాళ్ల పర్వం సాగుతోంది. ఇది కాస్త దాడుల వరకు వెళ్లింది. బీఆర్ఎస్ నేతల మాటలకు ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ శ్రేణులు దాడులకు దెగబడ్డారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్‌పై దాడి చేశారు. ప్రెస్ మీట్ జరుగుతుండగానే బీజేపీ కార్యకర్తలు దౌర్జన్యానికి దిగారు. కౌశిక్ రెడ్డి కారును ధ్వంసం చేశారు. రేవంత్, కేటీఆర్ కుమ్మక్కు అయ్యారని అందుకే కాళేశ్వరం సహా ఏ కేసులు కూడా ముందుకు కదలడం లేదని బండి సంజయ్ ఆరోపించారు. దీనిపై కేటీఆర్ కౌంటర్ ఇస్తూ ఎవరు ఎవరితో కుమ్మక్కు అయ్యారో తమకు తెలుసని అన్నారు. చాలా విషయాలు తమ వద్ద ఉన్నాయని సమయం వచ్చినప్పుడు అన్నింటినీ బయటపెడతామన్నారు. ఎవరికి ఎవరు సహాయ మంత్రిగా ఉన్నారో తేలుస్తామని అన్నారు. కచ్చితంగా ఒక్కో విషయం వెలుగులోకి వస్తుందని అన్నారు.

దీనిపై బండి సంజయ్ ప్రెస్‌మీట్ పెట్టి కేటీఆర్‌పై తీవ్ర పదజాలంతో దూషించారు. మనిషి పుట్టక అంటూ అసభ్యంగా మాట్లాడారు. కరీంనగర్‌లో పూర్తిగా కేటీఆర్‌ను తిరగనివ్వబోమని అన్నారు. తనపై చేసిన ఆరోపణలు రుజువులు చూపించాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్ మత్తులో ఏదేదో మాట్లాడుతున్నారని దునుమాడారు. దీనికి బీఆర్ఎస్ కౌంటర్ ఇచ్చింది. డ్రగ్స్ వాడే అలవాటు బండి సంజయ్‌కు ఉందని అన్నారు. ఉన్నమాట అంటే ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. తంబాకు, డ్రగ్స్ తినే అలవాటులో బండి సంజయ్ ఏదేదో మాట్లాడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ దాడిని తట్టుకోలేకపోయిన బీజేపీ శ్రేణులు ఆగ్రహంతో ఊగిపోయారు. ప్రెస్ మీట్ జరుగుతున్న టైంలోనే మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్‌పై దాడికి తెగబడ్డారు. లోపల ప్రెస్ మీట్ జరుగుతున్న టైంలోనే విధ్వంసం సృష్టించారు.

## కౌశిక్ రెడ్డి ఏమన్నాడంటే!

దాడులపై పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై బీజేపీ, కాంగ్రెస్ కలిపి హత్యాయత్నం చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యేపైనే ఈ స్థాయిలో దాడులు చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. తనను చంపేందుకు ఇప్పటికే రెక్కీ నిర్వహించారని ఇదే విషయాన్ని ఉదయం పెట్టిన ప్రెస్ మీట్‌లో చెప్పానని అన్నారు. అదే ఇప్పుడు కనిపించిందన్నారు. తనను చంపేందుకు కత్తులు, బాంబులు, రాడ్లతో వచ్చారని అన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దారి తప్పిందని చెప్పడానికి వరుసగా జరుగుతున్న ఘటనలే ఉదాహరణ అని అన్నారు. దాడులు చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయాలన్నారు. వారిని వెంటనే రిమాండ్‌కు తరలించాలని అన్నారు. తాను ఎవరినీ రెచ్చగొట్టలేదని అన్నారు. బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తాము రియాక్ట్ అయ్యామని అన్నారు.


# వివిఐపీ కల్చర్‌కు స్వస్తి

### - సాధారణ ట్రాఫిక్ లోనే సీఎం కాన్వాయ్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి కాన్వాయ్ వస్తోందంటే చాలు గంటల ముందే రోడ్లు ఖాళీ చేయడం, కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌ను నిలిపివేయడం మనకు తెలిసిందే. కానీ, తెలంగాణలో ఇప్పుడు ఆ సీన్ మారింది. సామాన్య ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు ఉండకూడదన్న తన నిర్ణయానికి కట్టుబడి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సాధారణ ట్రాఫిక్‌లోనే ప్రయాణించారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి జూబ్లీహిల్స్‌లోని తన నివాసం వరకు ఇతర వాహనాలతో పాటే సీఎం కాన్వాయ్ సాగడం నగరవాసులను ఆశ్చర్యపరిచింది. తన రాక కోసం వాహనాలను నిలిపివేసి ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని బుధవారమే సీఎం రేవంత్ రెడ్డి డీజీపీకి, ఉన్నత స్థాయి పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర పనుల మీద వెళ్లేవారు, ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు ముఖ్యమంత్రుల కాన్వాయ్ వల్ల గంటల తరబడి రోడ్లపై వేచి ఉండటం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలోనే గురువారం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి వస్తున్న సమయంలో సీఎం కాన్వాయ్ కోసం ట్రాఫిక్‌ను ఎక్కడా పూర్తిగా నిలిపివేయలేదు.

## సింగిల్ లేన్ విధానం.. మారిన ట్రాఫిక్ రూల్స్

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు కొత్త విధానాన్ని అమలు చేశారు. కాన్వాయ్ వెళ్లే సమయంలో రోడ్డును పూర్తిగా బ్లాక్ చేయకుండా, కేవలం ఒక లేన్‌ను మాత్రమే కాన్వాయ్ కోసం కేటాయించారు. మిగిలిన లేన్లలో సాధారణ వాహనాల రాకపోకలను యథావిధిగా అనుమతించారు.



దీనివల్ల సీఎం కాన్వాయ్ సాఫీగా సాగిపోవడంతో పాటు, ట్రాఫిక్ ఎక్కడా స్తంభించలేదు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్నవారు ప్రజలకు సేవకులుగా ఉండాలే తప్ప, పాలకుల్లా ఇబ్బందులు సృష్టించకూడదనే సంకేతాన్ని ఈ చర్య ద్వారా సీఎం రేవంత్ రెడ్డి పంపారు.

# విజయ్‌కు మళ్లీ ఎదురుదెబ్బ

### - ప్రభుత్వ ఏర్పాటుకు లభించని గవర్నర్ అనుమతి



**చెన్నై (ప్రశ్న న్యూస్)** టీవీకే అధినేత విజయ్‌కు మరోసారి బిగ్ షాక్ తగిలింది. విజయ్ ఈరోజు మరోసారి తమిళనాడు గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్‌ను కలిసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా తమను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్‌కు విజయ్ కోరినట్టుగా తెలుస్తోంది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ ఎమ్మెల్యేల పేర్లను సమర్పించడంలో విజయ్ విఫలమైనట్టుగా లోక్‌భవన్ వర్గాలు చెబుతున్నాయి. విజయ్‌ను తనను కలిసిన సందర్భంగా గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్, విజయ్‌కు ప్రభుత్ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యలో ఎమ్మెల్యేల మద్దతు ఉన్నట్టుగా లేఖలు సర్పించాలని సూచించినట్టుగా తెలుస్తోంది. అంతేకాకుండా ప్రమాణ స్వీకారానికి ముందు మెజారిటీని నిరూపించుకోవాలని కోరినట్టుగా సమాచారం."ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాపరమైన మద్దతు రుజువైన తర్వాతే టీవీకే అధినేత విజయ్ మఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగలరు. రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం ఉండాలని తమిళనాడు గవర్నర్ కోరుకుంటున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన ఎమ్మెల్యేల మద్దతు సంఖ్యాపరంగా రుజువైన వెంటనే విజయ్‌ను గవర్నర్ ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించవచ్చు" అని సంబంధిత వర్గాలు తెలిపాయని ఏఎన్ఐ వార్తా సంస్థ తెలిపింది.

అయితే ఈ పరిణామాలపై విజయ్ పార్టీ ఏ విధంగా స్పందిస్తుందనేది చూడాల్సి ఉంటుంది. టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించిన నేపథ్యంలో విజయ్ ప్రభుత్వ ఏర్పాటకు ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. విజయ్ బుధవారం రోజున లోక్‌భవన్‌కు వెళ్లి రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు 118 ఎమ్మెల్యేల మద్దతు కావాల్సి ఉండగా ఆ మేరకు మద్దతు తెలుపుతున్న ఎమ్మెల్యేల పేర్లు ఇవ్వకపోవడంతో విజయ్‌ను తమిళనాడు గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ పూర్తి జాబితా కోరినట్లు తెలుస్తోంది. దీంతో విజయ్‌కు ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ నుంచి ఆహ్వానం అందలేదు. ఈ నేపథ్యంలోనే విజయ్ గురువారం మరోసారి గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్‌ను కలిశారు. ఇక, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకేకు 108 స్థానాలు లభించాయి. ఇందులో విజయ్ రెండు చోట్ల గెలవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేల సంఖ్య 107 మాత్రమే. అయితే తమిళనాడు అసెంబ్లీలో మొత్తం 234 స్థానాలు ఉండగా ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. దీంతో విజయ్‌కు మరో 10 నుంచి 11 మంది ఎమమెల్యేల మద్దతు అవసరం.ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన నంబర్లను సాధించే ఉద్దేశంతో కాంగ్రెస్, సీపీఐ, విదుతలై చిరుతైగల్ కచ్చి (వీసీకే), మరికొన్ని ఇతర పార్టీలను టీవీకే సంప్రదించినట్టుగా తెలుస్తోంది. అయితే విజయ్‌కు ఒక కాంగ్రెస్ మినహా ఇతర పార్టీల నుంచి అధికారిక మద్దతు లభించలేదు. కాంగ్రెస్ తమ ఐదుగురు ఎమ్మెల్యే మద్దతుతో కూడిన లేఖను విజయ్ అందించగా ప్రస్తుతం విజయ్ టీవీకేకు 112 మంది ఎమ్మెల్యేల బలం మాత్రమే ఉంది.

# రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదు

### - హరీశ్ రావు ఆగ్రహం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)**వడ్ల కుప్పల వద్ద రైతుల గుండెల ఆగిపోతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో ఇలాంటి పరిస్థితిని తెలంగాణలో ఎప్పుడూ చూడలేదని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హరీశ్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నెల రోజులుగా వడ్లను కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. వడ్ల కుప్పల వద్దనే రైతుల గుండెలు ఆగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరుగుతున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని, కానీ వాస్తవాలు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయని మండిపడ్డారు.నేను వారిలా ఏసీ గదిలో కూర్చుని మాట్లాడటం లేదని విమర్శించారు. రైతుల మధ్య నిల్చుని, వారి గోడు విని మాట్లాడుతున్నానని అన్నారు. కల్లాలలో రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. తేమ పరీక్షకు పదిరోజులు, గోనె సంచులకు వారం రోజులు, కాంటా (తూకం) పెట్టడానికి మరో వారం రోజులు పడుతుందని ఆరోపించారు. మిల్లులకు వెళ్లిన తర్వాత కూడా లారీకి నాలుగైదు బస్తాల వరకు కటింగ్ పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఆందోళనతో ఉన్నారని హరీశ్ రావు అన్నారు. చౌటుప్పల్ మార్కెట్‌లో వర్షం పడితే కనుక వడ్ల కుప్పలు నీట మునిగే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు జరపాలని డిమాండ్ చేశారు. రైతుబంధు, యూరియా, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. తరుగు పెడితే తోలు తీస్తామని గతంలో సీఎం చెప్పారని, ఇప్పుడు బస్తాకు రెండు మూడు కిలోల తరుగు తీస్తుంటే ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.

# ఓ జైలు ప్రేమ కథ

### - మధ్యప్రదేశ్ జైల్లో అసిస్టెంట్ జైలర్, ఖైదీ మధ్య ప్రేమ



**భోపాల్ (ప్రశ్న న్యూస్)** మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్ జిల్లాలో ఓ అసాధారణ ప్రేమకథ అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. సత్నా సెంట్రల్ జైలులో అసిస్టెంట్ జైలర్‌గా పనిచేస్తున్న ఓ ముస్లిం మహిళ, గతంలో ఓ హత్య కేసులో జీవిత ఖైదు అనుభవించిన హిందూ వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

వివరాల్లోకి వెళితే రేవాకు చెందిన ఫిరోజా, సత్నా సెంట్రల్ జైలులో అసిస్టెంట్ జైలర్‌గా పనిచేస్తున్నారు. వారెంట్ సంబంధిత విధుల్లో ఆమె ఉండేవారు. అదే జైలులో ధర్మేంద్ర సింగ్ చాండ్లా అనే వ్యక్తి ఓ హత్య కేసులో జీవిత ఖైదు అనుభవించాడు. జైలులో మంచి ప్రవర్తనతో ఉంటూ, అధికారులకు పరిపాలనా పనుల్లో సహాయం చేసేవాడు. ఈ క్రమంలో ఫిరోజా, ధర్మేంద్ర మధ్య పరిచయం ఏర్పడి, అది స్నేహంగా మారి చివరికి ప్రేమకు దారితీసింది.ఈ వివాహానికి ఫిరోజా కుటుంబం తీవ్రంగా వ్యతిరేకించింది. అయినప్పటికీ, మే 5న లవకుశ్‌నగర్‌లో వారి వివాహం జరిగింది. పెళ్లికి ఫిరోజా కుటుంబ సభ్యులు ఎవరూ హాజరుకాలేదు. వారి స్థానంలో బజరంగ్‌దళ్, విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు ముందుకు వచ్చి కన్యాదానం చేయడం విశేషం. వేద మంత్రాల నడుమ, ఏడడుగులతో హిందూ సంప్రదాయాల ప్రకారం ఈ వివాహం జరిగింది. వరుడు ధర్మేంద్ర సింగ్ 2007లో చాండ్లా నగర్ పరిషత్ ఉపాధ్యక్షుడు కృష్ణ దత్ దీక్షిత్ హత్య కేసులో దోషిగా తేలి, జీవిత ఖైదు శిక్ష అనుభవించాడు. సుమారు 14 ఏళ్ల జైలు జీవితం తర్వాత, మంచి ప్రవర్తన కారణంగా నాలుగేళ్ల క్రితం విడుదలయ్యాడు. అప్పటి నుంచి బయట జీవితాన్ని గడుపుతున్నాడు.ఒక జైలు అధికారిణి, మాజీ ఖైదీని పెళ్లి చేసుకోవడం, అందులోనూ మతాంతర వివాహం కావడంతో ఈ జంట కథ స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. కొందరు దీనిని ప్రేమకు హద్దులు లేవనడానికి నిదర్శనంగా చూస్తున్నారు.

# మామిడి రైతుల ఆవేదనను పట్టించుకోని కూటమి ప్రభుత్వం

## - మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి - నునుసురాళ్ల గ్రామంలో మామిడి తోటలు పరిశీలన.





**తుగ్గలి:** మామిడి రైతుల ఆవేదనను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తెలియజేశారు. గురువారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల నునుసురాళ్ల గ్రామం నందు మండల వైసీపీ నాయకుల, గ్రామ రైతుల ఆధ్వర్యంలో మామిడి తోటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడి తోట పైన ఆధారపడి జీవిస్తున్న రైతులు గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె తెలియజేశారు. అకాల వర్షాలకు, గాలులకు చాలావరకు మామిడి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆమె తెలియజేశారు. మామిడి పంట సాగుకు ఎకరాకు ఒక లక్ష పెట్టుబడి వస్తుందని, మామిడి పంటకు సరైన ధర లేక మామిడి రైతులు అప్పుల పాలవుతున్నారని తెలియజేశారు.

కూటమి ప్రభుత్వం తక్షణమే మామిడి రైతులను ఆదుకొని, ఒక బాక్స్ 2000 రూపాయలు చొప్పున మద్దతు ధర ప్రకటించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మామిడి పంటను ఎగుమతులు చేయడం ద్వారా మామిడి పంటకు మంచి ధర వస్తుందని ఆమె తెలియజేశారు. ఈ ప్రభుత్వాలు మామిడి పంట ఎగుమతులను పూర్తిగా నిలిపివేయడంతో మామిడి పంట ధర పూర్తిగా పతనమైందని ఆమె తెలియజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతులకు ఏ పథకాలు సరిగ్గా అందడం లేదని ఆమె తెలియజేశారు. రైతులకు గిట్టుబాటు ధర, ఇన్సూరెన్స్ వంటివి రైతులకు అందరిని ద్రాక్షలాగా ఉన్నాయన్నారు.

అదేవిధంగా మొక్కజొన్న రైతులకు కూడా సరైన మద్దతు ధర లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆమె తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో రైతుల పరిస్థితి చాలా ఘోరంగా ఉందని ఆమె తెలియజేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో మరియు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రైతే రాజుగా వ్యవసాయానికి పెద్దపీట వేశారని ఆమె తెలియజేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకొని గిట్టుబాటు ధర కల్పించాలని ఆమె తెలియజేశారు. లేనిపక్షంలో మామిడి రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్, మండల అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, వైసిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రా రెడ్డి, మాజీ జడ్పిటిసి పగిడిరాయి జగన్నాథరెడ్డి, మేధావుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి రాతన మోహన్ రెడ్డి, నునుసురాళ్ల మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రతాపరెడ్డి, రమణారెడ్డి, శభాష్ పురం రాఘవరెడ్డి, ముక్కెళ్ల లక్ష్మణస్వామి, నునుసురాళ్ల గ్రామ రైతులు, మామిడి రైతులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 10న మెగా మెడికల్ క్యాంప్

- ఉచితంగా వైద్య పరీక్షలు, ఉచితంగా మందుల అందజేత
- హాజరుకాబోతున్న దాదాపు 25మంది స్పెషలిస్ట్ వైద్యులు
- అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు
- రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల కోసం ఈ శిబిరం
- ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీ భరత్ విజ్ఞప్తి

**రాజమహేంద్రవరం, మే 7:** ఈనెల 10వ తేదీ ఆదివారం రోజున స్థానిక కృష్ణ నగర కొత్తరోడ్డులోని వివి గార్డెన్స్‌లో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. ఇందుకు సంబందించిన పోస్టర్ ని ఆయన ఆవిష్కరించారు. కాంటినెంటల్ హాస్పిటల్స్ , నుంచి అన్ని డిపార్ట్‌మెంట్స్‌కి సంబంధించి వైద్యులు అలాగే వాసన్ ఐ కేర్ హాస్పిటల్స్ కి సంబంధించిన డాక్టర్లు అలాగే అలాగే జిఎస్ఎల్ మెడికల్ కాలేజ్ వైద్య నిపుణులు కూడా రాబోతున్నారని ఆయన తెలిపారు. మొత్తంమీద దాదాపు 25మంది స్పెషలిస్ట్ డాక్టర్లు ఈ శిబిరంలో ఉచితంగా వైద్య సేవలు అందిస్తారని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రాజమండ్రి ప్రజలే కాకుండా గోదావరి జిల్లా ప్రజలందరూ కూడా ఉపయోగించుకోవాలని కోరారు. సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్లు ఈ శిబిరానికి హాజరవుతున్నందున వైద్య పరీక్షలు చేయడంతో పాటు ఉచితంగా మందులు కూడా ఇవ్వబోతున్నామని మాజీ ఎంపీ భరత్ తెలిపారు. క్యాన్సర్, హార్ట్ ,కిడ్నీస్ , ఊపిరితిత్తులు, కీళ్ల నొప్పులు, న్యూరో, డెంటల్, గైనకాలజి తదితర విభాగాలకు సంబంధించిన నిపుణులు వస్తున్నందున ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకుంటారని ఆశిస్తున్నట్లు భరత్ తెలిపారు. కంటి పరీక్షల తర్వాత అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు కూడా చేయబోతున్నామని ఆయన తెలిపారు. పేదలకు ఉచితంగా ఆపరేషన్లు చేయించే ఆలోచన ఉందన్నారు. ఆరోగ్యశ్రీ పని చేయట్లేదని , మరోపక్క హాస్పిటల్స్‌లో డబ్బులు విపరీతంగా దోచే కార్యక్రమం చేస్తున్నారని పలువురు చెబుతున్నారని, ఇవన్నీ కూడా గమనించి, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు భరత్ తెలిపారు. అందుకే రాజమండ్రి పార్లమెంట్ పరిధిలోని ప్రజలంతా విచ్చేసి ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మీడియా వాళ్ళు కూడా కుటుంబ సమేతంగా వచ్చి ఉచిత వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాల బీసీ జెఎసి చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, డా గూడూరి శ్రీనివాసరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసంశెట్టి గంగాధరరావు, పోలు విజయలక్ష్మి, మజ్జి అప్పారావు, దాసి వెంకటరావు, వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభకు
# పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరుకావాలి

### - చొప్పరి జయశ్రీ

**కరీంనగర్ ప్రతినిధి** కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ మాట్లాడుతూ మే 10.న సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరుగుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు రావాలని, వచ్చి జయప్రదం చేయగలరని కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ వేదికపై భారతదేశ గౌరవాన్ని మరింత ముందుకు తీసుకెళుతున్నటువంటి నాయకులు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా ముందుకు వెళుతున్నటువంటి పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆమె అన్నారు. మే 10 న.సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరుగుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలందరూ విచ్చేసి జయప్రదం చేయగలరని చొప్పరి జయశ్రీ ప్రజలను కోరారు.

## వివిధ ఫెడరేషన్ చైర్మన్‌లకు
# నియామక పత్రాలు అందజేత



**హైదరాబాద్** నూతనంగా నియమితులైన వివిధ కుల ఫెడరేషన్ల చైర్మన్లు, వైస్ చైర్మన్లకు నియామక పత్రాలని టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ గాంధీ భవన్ లో అందజేసారు. మహేష్ కుమార్ మాట్లాడుతూ సామాజిక సమానత్వం, అన్ని వర్గాల సాధికారత కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోంది. ప్రతి వర్గానికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ సామాజిక న్యాయాన్ని బలోపేతం చేయడమే మా లక్ష్యం. నూతన బాధ్యతలు స్వీకరించిన అందరికీ హృదయపూర్వక అభినందనలని అన్నారు.

# కారు ఢీకొని చిన్నారి మృతి

**నిజామాబాద్** కారు ఢీకొని చిన్నారి మృతి చెందింది. నిజామాబాద్ రూరల్ చక్రధర్నగర్ తండా కు చెందిన కీర్తన (6) రోడ్డు దాటుతుండగా అతివేగంగా దూసుకొచ్చిన కారు ఢీకొట్టింది. చికిత్స పొందుతూ కీర్తన మృతి చెందింది. డెంటల్ కాలేజీ విద్యార్థి కారు నడిపినట్లు పోలీసులు గుర్తించారుఏ. కీర్తన తండ్రి ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన కారును సీజ్ చేసిన పోలీసులు, కేసు నమోదు చేసారు.

## సూర్యప్రభ వాహనంపై తేజోవంతంగా
# శ్రీ వేదనారాయణ స్వామి

**తిరుపతి, 2026** నాగలాపురం శ్రీ వేదనారాయణ స్వామి వారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజైన గురువారం ఉదయం స్వామివారు సూర్యప్రభ వాహనంపై భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన వాహనసేవ ఆలయ నాలుగు మాడ వీధుల్లో అత్యంత వైభవంగా సాగింది. గోవింద నామస్మరణల మధ్య భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారి అనుగ్రహం పొందారు. సకల లోకాలకు తేజస్సును ప్రసాదించే సూర్యభగవానుని ప్రతీకగా సూర్యప్రభ వాహనంపై స్వామివారు దర్శనమివ్వడం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది. సకల జీవరాశులకు ప్రాణాధారమైన సూర్యుని మహిమను ప్రతిబింబించేలా ఈ వాహనసేవ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేదనారాయణస్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకాలు నిర్వహించగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

# అన్ లోడింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్
- ఇల్లంతకుంట మండలంలోని కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల్లో తనిఖీ



**రాజన్న సిరిసిల్ల** కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే దాన్యాన్ని రైస్ మిల్లర్లు వెంట వెంటనే అన్ లోడింగ్ చేయించాలని కలెక్టర్ అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. మండలంలోని పెద్దలింగాపూర్, అనంతారంలోని కొనుగోలు కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గురువారం పరిశీలించారు. ధాన్యం రాశులు, కొనుగోలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు× హమాలీల సంఖ్యను పెంచాలిరైస్ మిల్లర్లు తమ మిల్లులో హమాలీల సంఖ్యను పెంచి కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే దాన్యం లారీలను అన్ లోడింగ్ చేయించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఇల్లంతకుంట మండలం చింతలకుంటపల్లి లోని లక్ష్మీ సాయి రైస్ మిల్లు, తాళ్ళపల్లి లోని రాజ రాజేశ్వర రైస్ ఇండస్ట్రీస్ లో అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ లోడింగ్, హమాలీల సంఖ్య పెంపు తదితర అంశాలపై మిల్లర్లకు పలు సూచనలు చేశారు అదనపు కలెక్టర్ వెంట మండల తహసీల్దార్ రాచకుంట్ల సురేష్ , ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు , ఏపీఎం కుమారస్వామి తో పాటు తదితరులు పాల్గొన్నారు

# పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రద్దు

రాజీనామా చేసే ప్రసక్తే లేదని భీష్మించుకు కూర్చున్నారు. ఈ నేపథ్యంలోనే పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆర్ఎన్ రవి తాజాగా ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. 293 అసెంబ్లీ స్థానాలు ఉన్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 స్థానాలతో క్లియర్ మెజార్టీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు రెడీ అయింది. ఇక 2011 నుంచి అధికారంలో ఉన్న టీఎంసీ పార్టీ ఈ ఎన్నికల్లో 80 స్థానాలకు పరిమితమైంది. అయినప్పటికీ ఎన్నికల ప్రక్రియ సరిగ్గా జరగలేదని ఎస్ఐఆర్ ప్రక్రియలో ఏకంగా 90 లక్షలకు పైగా ఓట్లను తొలగించారని దీదీ ఆరోపించారు. ఈ క్రమంలోనే కేంద్ర ఎన్నికల సంఘంపైనా రిగ్గింగ్ జరిగిందంటూ మమతా బెనర్జీ విమర్శలు గుప్పించారు. ఎన్నికల ఫలితాల తర్వాత మాట్లాడిన మమతా బెనర్జీ సీఎం పదవికి తాను రాజీనామా చేసేది లేదని స్పష్టం చేశారు. తాను లోక్‌భవన్‌కు వెళ్లను అని గవర్నర్‌కు రాజీనామా పత్రం ఇవ్వనని తేల్చి చెప్పారు. ఈ క్రమంలోనే ఎన్నికల సంఘంపైనా, బీజేపీపైనా తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఈ ఎన్నికల్లో టీఎంసీ ఓడిపోలేదని విజయం సాధించిందని తెలిపారు. తమ ఓట్లను చోరీ చేశారని మండిపడ్డారు. మరోవైపు బెంగాల్‌లో భారీ విజయాన్ని అందుకున్న బీజేపీ ఈనెల 9వ తేదీన కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతోంది. రాజధాని కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు జరగనున్నట్లు పశ్చిమ బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య అధికారికంగా వెల్లడించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా కేంద్రమంత్రులు, పలు రాష్ట్రాల సీఎంలు హాజరు కానున్నట్లు తెలిపారు.

# అభివృద్ధి సాధ్యమని ఆయన నొక్కి చెప్పారు.

### జిల్లాల మధ్య అభివృద్ధి పోటీ.. అల్లూరి జిల్లా కాఫీ సాగు ఆదర్శం!

రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధిలో కలెక్టర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని సీఎం పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో కాఫీ పంటకు వాల్యూ ఎడిషన్ ద్వారా గిరిజన రైతులకు ఆదాయం పెరిగిన తీరును ఆయన ఉదాహరణగా చూపారు. ఇదే తరహాలో ప్రతి జిల్లా తనదైన ప్రత్యేకతను చాటుకుంటూ వినూత్న ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాల మధ్యే కాకుండా, నియోజకవర్గాల మధ్య కూడా అభివృద్ధిలో పోటీ ఉండాలని, ఈ విషయంలో కలెక్టర్ల పనితీరుపై నిరంతరం అధ్యయనం చేస్తామని హెచ్చరించారు.

### వ్యవసాయం నుంచి స్పేస్ వరకు.. 10 శాతం వాటా లక్ష్యం!

దేశ వ్యవసాయ ఉత్పత్తుల్లో ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే 10 శాతం వాటాను కలిగి ఉందని, దీనిని మరింత పెంచాలని చంద్రబాబు కోరారు. అలాగే రాష్ట్రంలో అందుబాటులో ఉన్న రేర్ ఎర్త్ మినరల్స్ వంటి ఖనిజ సంపదను సమర్థవంతంగా వాడుకోవాలని సూచించారు. సర్వీస్ సెక్టార్‌ను బలోపేతం చేయడంతో పాటు, డ్రోన్ టెక్నాలజీ వంటి అత్యాధునిక సాంకేతికతను పాలనలో భాగం చేయాలని చెప్పారు. ప్రభుత్వం కేవలం సంక్షేమానికే పరిమితం కాదని, సంపద సృష్టి ద్వారానే పేదరికాన్ని నిర్మూలించగలమని ఆయన స్పష్టం చేశారు.

### భూ సమస్యల పరిష్కారం - పారదర్శకతకు పెద్దపీట

గత ప్రభుత్వ హయాంలో భూములకు సంబంధించి జరిగిన గందరగోళాన్ని సరిదిద్దాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. భూ రికార్డుల ప్రక్షాళన, రీ-సర్వే అంశాలపై పారదర్శకంగా వ్యవహరించాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని చెప్పారు. అలాగే జిల్లా కేంద్రాల్లో పెండింగ్‌లో ఉన్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను నామమాత్రంగా కాకుండా, అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం చూపేలా నిర్వహించాలని సూచించారు.

### అవినీతి రహిత పాలనే లక్ష్యం

పరిపాలనలో అవినీతికి తావుండకూడదని, క్షేత్రస్థాయిలో అవినీతి ఆరోపణలు వస్తే ఉపేక్షించబోమని చంద్రబాబు స్పష్టం చేశారు. మంచి అధికారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది, కానీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు అని పేర్కొన్నారు. రాబోయే ఐదేళ్లలో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో పనిచేయాలని, 2029 నాటికి స్పష్టమైన ఫలితాలను ప్రజల ముందు ఉంచాలని కలెక్టర్లకు ఆయన దిశానిర్దేశం చేశారు.

## పాఠశాల కోసం పురాతన
# ఆలయం కూల్చివేత



**వరంగల్** సమీకృత పాఠశాల నిర్మాణం కోసం 800 ఏళ్ల పురాతన శివాలయన్ని అధికారులు కూల్చివేసారు. వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం అశోక్ నగర్ ప్రాంతంలో 800 ఏళ్ల క్రితం కాకతీయ రాజు గణపతి దేవుడి కాలంలో నిర్మించిన శివాలయం కూల్చివేసారు. రాష్ట్ర పురావస్తు శాఖ పరిధిలో ఉన్న శివాలయాన్ని సమీకృత పాఠశాల నిర్మాణం కోసం బుల్డోజర్తో కూల్చడం అన్యాయం. ఇది తెలంగాణ చరిత్రకు మచ్చ అని తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ మండిపడ్డారు.

# ధర్మవరంలో ఏటీఎం చోరీ..

### - రాప్తాడు వద్ద మెషీన్ పడేసిన దుండగులు

**ధర్మవరం** మంగళవారం రాత్రి ఏకంగా ఏటీఎం మెషిన్ ను దొంగిలించిన దుండగులు చివరకు మెషిన్ నె రాప్తాడు దగ్గర పడేసారు. అందులోనుంచి రూ.10 లక్షల నగదు అపహరించారు. డబ్బు తీసుకుని రాప్తాడు మండలం హంపాపురం వద్ద ఏటీఎం ను పడేసారు. ధర్మవరం పట్టణంలోని ఐడీఎఫ్ సీ బ్యాంకు ఏటీఎం ను బోలేరోతో లాగి దొంగిలించారు. పోలీసులు దొంగల కోసం గాలిస్తున్నారు.

# బహిరంగ చర్చకు సిద్ధమా..?

### - ఎమ్మెల్యేకు కార్యకర్త సవాల్

**గార్లదిన్నె** శింగనమల టీడీపీ ఎమ్మెల్యే బండారు శ్రావణిపై కార్యకర్త తిరుగుబాటు చేసాడు. టీడీపీ ఎమ్మెల్యే బండారు శ్రావణి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించాడు. డబ్బుకు కక్కుర్తిపడి టీడీపీ నేతలు, కార్యకర్తలను స్వయంగా ఎమ్మెల్యే అణచివేస్తున్నారని ఆవేదనతో సెల్ఫీ వీడియో విడుదల చేసాడు. గార్లదిన్నె మండలం కనుంపల్లి గ్రారోపించాడు. మానికి చెందిన దళిత టీడీపీ కార్యకర్త ప్రసాద్ ఎమ్మెల్యే బహిరంగ చర్చకు వస్తే అన్ని అరాచకాలు బయటపెడుతానని స్పష్టం చేసాడు. సదరు వీడియో సోషల్ మీడియా లో వైరల్ గా మారింది. టీడీపీ కార్యకర్త ప్రసాద్ వీడియో ఇటీవల కనుంపల్లి గ్రామంలో పర్యటించిన టీడీపీ ఎమ్మెల్యే బండారు శ్రావణి ప్రశ్నించేందుకు వెళ్లినప్పు పోలీసులు ఈడ్చుకెళ్లారు.

### కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై

## బిజెపి కార్యకర్తల దాడి అమానుషం

**- దాడి చేసిన దుండగులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.**

**- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్**

**హుస్నాబాద్** కరీంనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై అక్కడి బిజెపి కార్యకర్తలు దాడికి పాల్పడడం అమానుషమైన చర్య అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. గురువారం ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై డ్రగ్స్ అంటూ అనేక ఆరోపణలు చేస్తున్న బిజెపి, కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను ఖండిస్తూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను అపార్థం చేసుకొని దాడికి పాల్పడ్డారని అన్నారు.

కార్యాలయం పై దాడి చేయడంతో పాటు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వాహనాన్ని ధ్వంసం చేశారన్నారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు ఇలాంటి చర్యలకు పాల్పడడం వారి నియంతృత్వ ధోరణికి నిదర్శనం అన్నారు. ఏమైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడడం ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు అన్నారు. క్యాంపు కార్యాలయం పై దాడి చేయడంతో పాటు ఎమ్మెల్యే వాహనాన్ని ధ్వంసం చేసిన దుండగులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు బిజెపి పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

### 1745 పాలసీలతో కడప డివిజన్లో నే

## ప్రథమ స్థానం..



**ఆళ్లగడ్డ** నంద్యాల బ్రాంచ్ లో గడిచిన ఆర్థిక సంవత్సరంలో 1745 జీవిత బీమా పాలసీలను సేకరించి ప్రథమ స్థానంలో నిలిచిన సీనియర్ డెవలప్మెంట్ ఆఫీసర్ దేవా ను గురువారం బ్రాంచ్ అధికారులు ఘనంగా సత్కరించారు. ఆళ్లగడ్డలోని జీవిత బీమా శాటిలైట్ కార్యాలయంలో జరిగిన నంద్యాల, ఆళ్లగడ్డ అభివృద్ధి అధికారుల సమావేశంలో నంద్యాల బ్రాంచ్ మేనేజర్ శివ శంకర్ కుమార్, ఆళ్లగడ్డ బీ. ఏం శ్రీనివాసులు మాట్లాడుతూ.. కృషి పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చని కొనియాడారు. ఈ ఏడాది కూడా అభివృద్ధి అధికారులు అందరూ సమిష్టిగా కృషిచేసి బ్రాంచికి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి బీమా పాలసీలను సేకరించాలని మేనేజర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మేనేజర్(ఏజెన్సీ )సుబ్బ నరసింహ అభివృద్ధి అధికారులు దేవా, విజయభాస్కర్, మధుమోహన్ రెడ్డి, శ్రీరాములు, సాయి ఈశ్వర్ రెడ్డి, విజయ శేఖర్, కేశవరెడ్డి, వెంకటరమణ, శశికళ, జగదీష్ కుమార్, కుప్పల శివ శంకర్, నాగార్జున, రాజశేఖర్, కుమ్మరి శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### రాతిదూలం పోటీలను ప్రారంభించిన టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి



**కొలిమిగుండ్ల** లిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు సీనియర్ వృషభాలకు రాతిదూలం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను కొలిమిగుండ్ల మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి రైతులు రైతు సంఘం నాయకులతో కలిసి గురువారం నాడు ఘనంగా ప్రారంభించారు. అనంతరం రైతు సంబరాల సందర్భంగా మొదటి కాడి రైతును రైతు సంఘం నాయకులు మూలే రామేశ్వర్ రెడ్డి, మూలే హుస్సేన్ రెడ్డి, గూలి నాగేశ్వర్ రెడ్డి, గూలి రామచంద్రారెడ్డి, కలిసి రైతును ఘనంగా సన్మానించారు. రాతిదూలం పోటీలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రాంకో సిమెంట్ యాజమాన్యం వారి ఆధ్వర్యంలో ఇవాళ ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మూలే రామేశ్వర్ రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి ఆర్ లక్ష్మిరెడ్డి, గొంగటి హుసేన్ రెడ్డి, గొంగటి నారాయణరెడ్డి, సత్యం రెడ్డి, అంబటి వివేక్ రెడ్డి, ఇటిక్యాల తోట శివారెడ్డి, తోట అమర్నాథరెడ్డి, కళ్యాణ్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, కృష్ణ రంగారెడ్డి, లోకనాథరెడ్డి, నిమ్మకాయల దస్తగిరి, రంగయ్య, ఎర్రగుడి రాజగోపాల్, కోటపాడు శివరామిరెడ్డి, కోటపాడు శివారెడ్డి, లోకేపల్లె మధు ప్రసాద్ రెడ్డి, పెద్ద వెంతుర్ల చెన్నారెడ్డి, కమ్మవారిపల్లె వెంకటేశ్వరరావు, పుల్లారెడ్డి, మందా విజయ్, రవికుమార్, బొట్టు స్వామి, వేణు యాదవ్, బెలుము సత్యనారాయణ రెడ్డి, పల్లె వెంకటేశ్వర్ రెడ్డి, వెన్నపూస రామచంద్రారెడ్డి, సురేష్ నాయుడు, వెంకటేష్, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కొండగట్టులో హనుమాన్ పెద్ద జయంతి

## వేడుకలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**- అదనపు ఎస్పీ చేతన్ నితిన్**



**జగిత్యాల** కొండగట్టులో ఈ నెల 10 నుండి 13 వరకు నిర్వహించనున్న హనుమాన్ పెద్ద జయంతి మహోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు ఎస్పీ చేతన్ నితిన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జయంతి వేడుకల సందర్భంగా వేలాదిగా భక్తులు ఆలయానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆలయ పరిసర ప్రాంతాలు, క్యూలైన్లు, మాలవిరమణ ప్రాంతాలు, పార్కింగ్ ప్రదేశాలు, వాహనాల రాకపోకలు జరిగే మార్గాలు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని పేర్కొన్నారు. ఎలాంటి నేరాలకు తావులేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ భద్రతా ఏర్పాట్ల పరిశీలనలో అదనపు ఎస్పీ తో పాటు డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, సీఐలు రవి, సుధకర్,కరుణాకర్, ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉంది

**- దివ్యాంగుల్లో ఆత్మ విశ్వాసం పెంపొందాలి**

**- దివ్యాంగులకు రూ.83 లక్షల ఉపకరణాల పంపిణీ**

**- అర్హులందరికీ సహాయం అందిస్తాం**

**- కేంద్ర మంత్రి : బండి సంజయ్ కుమార్**

సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సినారే కళామందిరంలో గురువారం ఇండియన్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్ సీఎస్ఆర్ నిధులతో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు రూ.83 లక్షల విలువైన 813 ఉపకరణాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ఈ సందర్భంగా వినికిడి యంత్రాలు, బ్యాటరీ సైకిళ్లు, సుగమ్య కేన్లు, స్మార్ట్ ఫోన్లు తదితర పరికరాలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయ పరికరాలు అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు ఈ ఏడాది 15 వేల సైకిళ్ల పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అర్హులను గుర్తించి ఉపకరణాలు అందిస్తున్నామని తెలిపారు. సిరిసిల్లలో దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూపారాణి, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఐఓసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ వినీత్ కౌల్, సీఎస్ఆర్ హెడ్ కైలాస్ కాంత్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జడ్పీ సీఈవో వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






## గిరిజన గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య శిబిరము



**ఆత్మకూరు** ఆత్మకూరు సామాజిక వైద్య కేంద్రంలో గురువారము గిరిజన గర్భిణీ స్త్రీల ప్రత్యేక వైద్య శిబిరాన్ని డాక్టర్ రాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరానికి పరిసర గిరిజన గూడేముల నుంచి పలువురు గర్భిణీ స్త్రీలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాయుడు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు గర్భధారణ సమయంలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. తల్లి మరియు శిశువు ఆరోగ్యంగా ఉండేందుకు సమతుల్య ఆహారం తీసుకోవడం, ఐరన్ మరియు కాల్షియం మాత్రలను వైద్యుల సూచనల మేరకు వినియోగించడం అవసరమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను గిరిజన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గర్భధారణ సమయంలో ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ శిబిరంలో వైద్య సిబ్బంది గర్భిణీ స్త్రీలకు రక్తపోటు, హీమోగ్లోబిన్ తదితర పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమములో హెడ్ నర్స్ చెంచులక్ష్మి స్టాఫ్ నర్స్ గీత కుమారి ఎస్ ఎస్ కే మేనేజర్ ఇస్మాయిల్ జబివుల్ల ఆర్ డి టి స్వచ్ఛంద సేవ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్** బాధితులు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ గురువారం వెస్ట్ జోన్ పరిధిలోని చిల్పూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ ఉదయం చిల్పూర్ పోలీస్ స్టేషన్ కు పోలీస్ అధికారులు పోలీస్ కమిషనర్ కు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్, ఐటీ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును సీపీ సిబ్బందిని పని తీరును అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులతో పాటు, రౌడీ షీటర్లు, అనుమానితుల రికార్డులు, ప్రస్తుతం పెండింగ్ కేసుల రికార్డ్ లకు సీపీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి కానిస్టేబుల్ గ్రామాలను సందర్శించి శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రతి గ్రామస్తుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగహనా కల్పించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలు తీసుకోవాలని,అక్రమ ఇసుక రవాణా, పాఠశాలల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందికి తెలిపారు. ఈ తనిఖీల్లో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ భీం శర్మ, సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్.ఐ నవీన్ కుమార్ వున్నారు.

### మే 9న బద్వేల్‌లో ఉచిత

## మెగా కంటి వైద్య శిబిరం

**బద్వేలు** బద్వేలు లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మే 9వ తేదీ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు బద్వేలు సుమిత్రానగర్ కు చెందిన ఉపాధ్యాయుడు వీరదాసరి జేకబ్ సెల్వరాజ్ తెలియజేశారు. నెల్లూరు పట్టణం బృందావనం కు చెందిన సుశీల నేత్రాలయ వారిచే 9వ తేదీ శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్.పి.సుధాకర్ రాజు, డాక్టర్.వి.జవహర్ సత్య బాబు, డాక్టర్.మేఘన లు పాల్గొని ప్రజలకు ఉచిత కంటి వైద్య సంబంధిత పరీక్షలు నిర్వహిస్తారన్నారు. గ్లాకోమా, శుక్లం, రెటీనా తదితర కంటి వ్యాధులకు పరీక్షలు చేసి తగిన వైద్య సలహాలు అందిస్తారన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ, క్యాస్ లెస్ (ఈహెచ్ఎస్) ద్వారా నెల్లూరులోని సుశీల నేత్రాలయ ఆసుపత్రి నందు ఉచితంగా ఆపరేషన్లు కూడా నిర్వహిస్తారన్నారు.

ఆపరేషన్ అవసరమైన వారిని క్యాంపు రోజునే ఆసుపత్రికి తీసుకువెళ్లే ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు కూడా పంపిణీ చేస్తారన్నారు. ఈ కంటి పరీక్షలకు హాజరయ్యేవారు ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ మరియు ఈహెచ్ఎస్ కార్డులను తీసుకొని రావాలన్నారు. బద్వేల్ లో జరిగే ఈ అవకాశాన్ని ప్రజలు, ఉద్యోగ, ఉపాధ్యాయులు పెన్షనర్లు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ధాన్యం కొనుగోళ్లలో రైతులకు అన్యాయం చేయొద్దు

**- తరుగు కోతలు లేకుండా పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలి**

**- కొనుగోలు కేంద్రాలకు వెంటనే లారీలు ఏర్పాటు చేయాలి**

**- భాజపా మండల సీనియర్ నాయకులు : కొనుకటి హరీష్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రైతులను మోసం చేసే మిల్లర్లు, నిర్లక్ష్య అధికారులపై కేసులు నమోదు చేయాలని, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మండల సీనియర్ నాయకులు కొనుకటి హరీష్ డిమాండ్ చేశారు. రైతుల నుంచి ఎలాంటి తరుగు కోతలు లేకుండా ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని కోరారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి సరిపడా లారీలను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేసి, కొనుగోలు చేసిన వడ్లను నిల్వ ఉండకుండా తరలించేలా ప్రత్యేక రవాణా ప్రణాళిక అమలు చేయాలని అన్నారు. కేంద్రాల్లో పెండింగ్‌లో ఉన్న ధాన్యాన్ని రోజువారీ లక్ష్యాలతో తరలించి రైతులు నష్టపోకుండా చూడాలని సూచించారు. నాణ్యమైన ధాన్యాన్ని బి-గ్రేడ్‌గా చూపిస్తూ రైతులను నష్టపరుస్తున్న మిల్లర్లపై, అలాగే బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న సివిల్ సప్లై అధికారులపై చీటింగ్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రైతుల పక్షాన భారీ ఎత్తున ఆందోళనలు చేపడతామని హరీష్ హెచ్చరించారు.

## భద్రతా నియమాలు కచ్చితంగా పాటించాలి

**రాయచోటి** స్కూల్ బస్సులు తప్పనిసరిగా భద్రత నియమాలు పాటించాలని రాయచోటి అజయ్ కుమార్ హెచ్చరించారు గురువారం అన్నమయ్య జిల్లాలోని రాయచోటి సుండుపల్లి మార్గాలలో తిరుగుతున్న పాఠశాలల బస్సులను వాటి కండిషన్లను పరిశీలించారు ఈ సందర్భంగా ఎం వి ఐ మాట్లాడుతూ60 ఏళ్లలోపు వయసుతోపాటు ఐదు సంవత్సరాలు అనుభవంతో కూడిన హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారే స్కూల్ బస్సులు డ్రైవింగ్ చేయాలి..విద్యార్థులు సురక్షితంగా ప్రయాణించడానికి మోటార్ అధికారులు అన్ని రకాల చర్యలు చేపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కమిషనర్, అన్నమయ్య జిల్లా రవాణా శాఖ అధికారి ఆదేశాల మేరకు సుండుపల్లి మండలంలో స్కూల్ బస్సులు తనిఖీలు వాటి కావలసిన భద్రత నియమాలపై అవగాహన కల్పించారు పలు భద్రతా నియమాలు వాహన చోదకులకు పాఠశాలల యాజమాన్యాలకు మీడియా ద్వారా ఎం వి ఐ అజయ్ కుమార్ వెల్లడించారు. ఈ ఏడాది స్కూల్లో ప్రారంభమయ్యే లోపల స్కూల్ బస్సులు అన్ని రకాల భద్రత నియమాలు పాటించాలని ప్రవేట్ స్కూల్ కాలేజ్ యాజమాన్యాలకు సూచించారు రాయచోటి ఎం.వి.ఐ అజయ్ కుమార్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కమిషనర్, అన్నమయ్య జిల్లా రవాణా శాఖ అధికారి ఆదేశాల మేరకు సుండుపల్లి మండలంలోని పలు పాఠశాల కాలేజ్ బస్సుల భద్రత నియమాలను పరిశీలించినట్లు అజయ్ మీడియా ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా మోటారు వాహనాల చట్టాలను ప్రతి పాఠశాల యాజమాన్యాలు పాటించాలని వారికి సూచించారు. 32 రకాల భద్రత నియమాల గురించి వారికి అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. సుండుపల్లి మండలంలో సుమారు 22 పైగా కాలేజ్, స్కూల్ బస్సులు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ ఏడాది స్కూల్స్,కాలేజీలు ప్రారంభమయ్యే లోపల బస్సులకు అన్ని రకాల భద్రత నియమాలు ఉండేటట్లు చూసుకోవాలని తెలియజేసామన్నారు. భద్రత నియమాలు పాటించని స్కూల్ యాజమాన్యాలపై కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం జరుగుతుందన్నారు. ఇటీవల కాలంలో స్కూల్ బస్సులు అనేక ప్రమాదాలకు గురవుతున్న పరిస్థితులు మనం చూస్తూనే ఉన్నామన్నారు. అటువంటి సమస్యలు లేకుండా విద్యార్థులు సురక్షితంగా ప్రయాణించేందుకు ట్రాన్స్పర్ అధికారులు కఠినమైనటువంటి చర్యలు అమలు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. స్కూల్ యాజమాన్యాలు డ్రైవర్ తో పాటు అటెండర్ కూడా తప్పకుండా నియమించుకోవాలన్నారు. అన్ని రకాల రికార్డులు తప్పనిసరిగా బస్సులో పెట్టుకొని ఎక్కడైనా పోలీసు రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించినప్పుడు వారికి చూపించాల్సిన బాధ్యత ఉందన్నారు.

## మహిళా ఎమ్మెల్యేతో మీడియా ముందే అనుచిత ప్రవర్తన

**తిరువనంతపురం** కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల వేళ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం వేదికగా చోటుచేసుకున్న ఒక ఘటన ఇప్పుడు రాజకీయంగా పెను సంచలనం సృష్టిస్తోంది. కొల్లాం నియోజకవర్గం నుండి విజయం సాధించిన కాంగ్రెస్ మహిళా నేత బిందు కృష్ణ పట్ల సీనియర్ నాయకుడు చెరియన్ ఫిలిప్ ప్రవర్తించిన తీరు తీవ్ర విమర్శలకు దారితీసింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది కొల్లాం ఎమ్మెల్యేగా గెలుపొందిన బిందు కృష్ణ, ఫలితాల అనంతరం పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపే క్రమంలో సీనియర్ నేత చెరియన్ ఫిలిప్ అత్యుత్సాహం ప్రదర్శించారు. అందరూ చూస్తుండగానే ఆమెను కౌగిలించుకునేందుకు ప్రయత్నించారు. అయితే ఆయన ప్రవర్తనతో అప్రమత్తమైన బిందు కృష్ణ, వెంటనే అసహనం వ్యక్తం చేస్తూ ఆయన చేతులను పక్కకు నెట్టివేశారు. ఒక మహిళా ప్రతినిధి అని కూడా చూడకుండా బహిరంగంగా ఆయన చేసిన ఈ పనికి అక్కడున్న వారంతా అవాక్కయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు బయటకు రావడంతో నెటిజన్లు చెరియన్ ఫిలిప్ వైఖరిపై మండిపడుతున్నారు. గెలిచిన ఉత్సాహం ఉండొచ్చు కానీ, ఒక మహిళా నాయకురాలి అనుమతి లేకుండా ఆమెతో అలా ప్రవర్తించడం సంస్కారం అనిపించుకోదు అంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. బిందు కృష్ణ తక్షణమే స్పందించి అతడిని అడ్డుకున్న తీరును పలువురు మహిళా సంఘాల నేతలు అభినందిస్తున్నారు. సొంత పార్టీకి చెందిన సీనియర్ నేత కావడంతో కేరళ కాంగ్రెస్ ఇప్పుడు డిఫెన్స్‌లో పడింది. ఈ ప్రవర్తనపై పార్టీ క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. ప్రత్యర్థి పార్టీలైన సీపీఎం, బీజేపీలు కూడా ఈ అంశాన్ని అస్త్రంగా చేసుకుని కాంగ్రెస్‌పై విమర్శలు ఎక్కుపెట్టాయి. మహిళా భద్రత గురించి మాట్లాడే కాంగ్రెస్, సొంత పార్టీ మహిళా నేతలకే భద్రత కల్పించలేకపోతోందని ఎద్దేవా చేస్తున్నాయి. ఈ వివాదంపై అటు బిందు కృష్ణ గానీ, ఇటు చెరియన్ ఫిలిప్ గానీ ఇంకా అధికారికంగా స్పందించాల్సి ఉంది.

# 'పెద్ది' మూవీ ఫైనల్ ఎడిట్ లాక్డ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ రూరల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'పెద్ది'తో వెండితెరపై సంచలనం సృష్టించడానికి సిద్ధమవుతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత దర్శకుడు బుచ్చి బాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఈ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఘనంగా విడుదల కానుంది.ఈ ఏడాది అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటైన 'పెద్ది' ఫైనల్ ఎడిట్‌ను మేకర్స్ లాక్ చేశారు. దీంతో ఈ సినిమాకు సంబంధించిన ఫైనల్ కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. షార్ప్, ఎమోషనల్ డెప్త్ తీసుకురావడంలో పేరుపొందిన జాతీయ అవార్డు గ్రహీత, ఎడిటర్ నవీన్ నూలి ఈ చిత్రానికి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు. బుచ్చి బాబు సానా గ్రేట్ విజన్ తో 'పెద్ది' ఎమోషన్, యాక్షన్, గ్రాండియర్ తో నిండిన ఒక భారీ సినిమాటిక్ అనుభూతిని అందించబోతుంది. ఈ సినిమా కోసం రామ్ చరణ్ కంప్లీట్ గా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో ఆయన మేకోవర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.టెక్నికల్‌గా 'పెద్ది' అత్యున్నత స్థాయిలో తెరకెక్కుతోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, ఆర్ రత్నవేలు సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్ ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.రూరల్ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్, భారీ యాక్షన్ ఎపిసోడ్స్, బలమైన భావోద్వేగాలతో రూపొందుతున్న 'పెద్ది' పాన్ ఇండియా స్థాయిలో పలు దక్షిణ భారత భాషలతో పాటు హిందీలో విడుదల కానుంది.అభిమానుల్లో ఉత్సాహాన్ని మరింత పెంచుతూ జూన్ 3 నుంచే ప్రపంచవ్యాప్తంగా భారీ ప్రీమియర్ షోలు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. దీంతో 'పెద్ది' ఓ హిస్టారిక్ ఓపెనింగ్‌కి సిద్ధమవుతోంది. తారాగణం: మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్, శివ రాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, బొమన్ ఇరానీ

# లీలావతి ఆద్యంతం నవ్విస్తుంది



'ప్రస్తుతం నేను సినిమాల్ని ఒప్పుకోవడం లేదు. ఫ్యామిలీకే టైం కేటాయిస్తున్నా. నా బాబుతోనే సమయం గడచిపోతున్నది.. అందుకే సినిమాలకు కాస్త విరామం తీసుకుంటాను' అని చెప్పింది కథానాయిక లావణ్య త్రిపాఠి. ఆమె ప్రధాన పాత్రలో నటించిన వినోదాత్మక చిత్రం 'సతీ లీలావతి' ఈ నెల 8న ప్రేక్షకుల ముందుకురానుంది. తాతినేని సత్య దర్శకుడు. ఈ సందర్భంగా బుధవారం లావణ్య త్రిపాఠి విలేకరులతో ముచ్చటించింది. ఈ సినిమా షూటింగ్ టైంలోనే తాను ప్రెగ్నెట్ అయ్యానని, టీమ్ అందరి సహకారంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా షూటింగ్ పూర్తిచేశానని చెప్పింది. 'ఈ సినిమాలో నేను డైరెక్టర్ పాత్రలో కనిపిస్తాను. ఈ కథలో వినోదంతో పాటు చక్కటి సందేశం ఉంటుంది. హృదయానికి హత్తుకునే ఎమోషనల్ సన్నివేశాలు కూడా ఉంటాయి' అని లావణ్య త్రిపాఠి తెలిపింది. రామ్‌చరణ్ ఎప్పుడూ సపోర్టివ్‌గా ఉంటారని, ఈ సినిమా ట్రైలర్‌ను ఆయన రిలీజ్ చేయడం సంతోషంగా అనిపించిందని ఆమె తెలిపింది.దవరుణ్‌తేజ్ రూపంలో తనకు అర్థం చేసుకునే భర్త దొరికాడని, ప్రస్తుతం తాము బాబుతో కలిసి హ్యాపీగా ఉన్నామని లావణ్య త్రిపాఠి చెప్పింది. 'వరుణ్‌తేజ్‌తో కలిసి నటించాలనుంది. మేం రియల్‌లైఫ్‌లో కలిసే ఉన్నాం. కాబట్టి తెరపై మా జంట కొత్తగా కనిపించాలంటే కథ విభిన్నంగా ఉండాలి. అలాంటి వైవిధ్యమైన కథ దొరికితే భవిష్యత్తులో తప్పకుండా కలిసి నటిస్తాం' అని లావణ్య త్రిపాఠి పేర్కొన్నది.

# అవతార్ కష్టాలు: చిక్కుల్లో జేమ్స్ కామెరాన్

## - అది తన ముఖమే అంటున్న నటి



ప్రపంచవ్యాప్తంగా సినీ చరిత్రలో రికార్డులు సృష్టించిన 'అవతార్' సిరీస్ ఇప్పుడు ఓ భారీ వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమాలోని కీలకమైన హీరోయిన్ 'నేయ్‌తిరి' పాత్రను తన ముఖం ఆధారంగా, ఎలాంటి అనుమతి లేకుండా సృష్టించారని ఆరోపిస్తూ స్థానిక తెగకు చెందిన నటి క్వోరియన్కా కిల్చర్ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ప్రముఖ దర్శకుడు జేమ్స్ కామెరాన్, వాల్ట్ డిస్నీ కంపెనీలను ప్రతివాదులుగా చేర్చారు. క్వోరియన్కా కిల్చర్ 2005లో 'ది న్యూ వరల్డ్' అనే చిత్రంలో నటించారు. అప్పుడు ఆమె వయసు కేవలం 14 సంవత్సరాలు. ఆ సమయంలో ఎల్‌ఏ టైమ్స్‌లో ప్రచురితమైన ఆమె ఫోటోను జేమ్స్ కామెరాన్ తన డిజైన్ బృందానికి ఇచ్చి, 'నేయ్‌తిరి' పాత్ర ముఖ కవళికలను రూపొందించమని చెప్పారని దావాలో ఆరోపించారు. తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, అనుమతి తీసుకోకుండా, కనీసం గుర్తింపు గానీ, నష్టపరిహారం గానీ చెల్లించకుండా తన బయోమెట్రిక్ గుర్తింపును వాడుకున్నారని ఆమె పేర్కొన్నారు. ఆసక్తికరంగా, ఈ ఆరోపణలకు బలం చేకూరుస్తూ స్వయంగా కామెరాన్ గతంలో చేసిన వ్యాఖ్యలే ఇప్పుడు కీలకంగా మారాయి. అవతార్ విడుదల తర్వాత ఓ కార్యక్రమంలో కిల్చర్‌ను కలిసిన కామెరాన్, నేయ్‌తిరి పాత్రకు ఆమె అందమే స్ఫూర్తి అని చెబుతూ ఒక స్కెచ్‌పై సంతకం చేసి ఇచ్చారు. అంతేకాకుండా, ఓ ఇంటర్వ్యూలో కూడా "నేయ్‌తిరి పాత్రకు అసలు మూలం ఎల్‌ఏ టైమ్స్‌లోని క్వోరియన్కా కిల్చర్ ఫోటోనే. ఆమె ముఖంలోని కింది భాగం చాలా ఆసక్తికరంగా ఉంటుంది" అని కామెరాన్ చెప్పిన వీడియో గతేడాది వైరల్ కావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. స్థానిక ప్రజల హక్కుల గురించి మాట్లాడినట్లు కనిపించే అవతార్ సినిమా, వాస్తవానికి ఓ స్థానిక అమ్మాయి గుర్తింపును ఆమెకు తెలియకుండా వాడుకుందని దావాలో ఆరోపించారు. ఈ నేపథ్యంలో తనకు నష్టపరిహారంతో పాటు, సినిమా లాభాల్లో వాటా ఇవ్వాలని, బహిరంగంగా ఈ తప్పును సరిదిద్దాలని కిల్చర్ డిమాండ్ చేస్తున్నారు. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో విచారణ దశలో ఉంది.

# 'సిటాడెల్ 2' సిరీస్ రివ్యూ!



ప్రియాంక చోప్రా .. రిచర్డ్ మాడెన్ ప్రధానమైన పాత్రలను పోషించిన 'సిటాడెల్' సిరీస్ లో, సీజన్ 1కి విశేషమైన ఆదరణ లభించింది. స్పై థ్రిల్లర్ జోనర్లో రూపొందిన ఈ సిరీస్, యాక్షన్ సీక్వెన్స్ వైపు నుంచి మంచి మార్కులు కొట్టేసింది. అలాంటి ఈ సిరీస్ నుంచి సీజన్ 2 ఎప్పుడు వస్తుందా అని అంతా ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 6వ తేదీ నుంచి సీజన్ 2 స్ట్రీమింగ్ కి వచ్చింది. 7 ఎపిసోడ్స్ గా రూపొందిన ఈ సిరీస్, ఇంగ్లిష్ తో పాటు వివిధ భాషల్లో అందుబాటులో ఉంది.ప్రపంచంలోని అత్యంత సంపన్నులచే 'మాంటికోర్' అనే ఒక వ్యవస్థ కొనసాగుతూ ఉంటుంది. హత్యలు చేయించడం మొదలు .. ప్రభుత్వాలను మార్చేయగల ఉన్మాదుల వ్యవస్థగా అది కొనసాగుతూ ఉంటుంది. 'మాంటికోర్'కి అడ్డుకట్ట వేయడానికి 'సిటాడెల్' అనే ఒక గూఢచారి వ్యవస్థ రంగంలోకి దిగుతుంది. ఆ గూఢచారి విభాగంలో నాడియా (ప్రియాంక చోప్రా) మేసన్ కేన్ (రిచర్డ్ మాడెన్) బెర్నార్డ్ పనిచేస్తూ ఉంటారు. కానీ ఆ ఏజెంట్లు అందరూ ఇప్పుడు చల్లాచెదురై ఉంటారు. అందుకు కారణం మేసన్ కేన్ తల్లి దాలియా. దాలియా 'మాంటికోర్'లో పనిచేస్తుందని తెలియని మేసన్, తమ గూఢచారి సంస్థకి సంబంధించిన ఏజెంట్ల జాబితాను ఆమెకి ఇస్తాడు. అలా చాలా మంది ఏజెంట్లు చనిపోవడానికి అతను కారకుడవుతాడు. ఆ ప్రమాదకర పరిస్థితి తరువాత, మేసన్ .. నాడియా .. బెర్నార్డ్ తలో దిక్కు అవుతారు. 'ఆబీ'ని పెళ్లి చేసుకున్న మేసన్, ఆమెతో ఆనందకరమైన జీవితాన్ని గడుపుతూ ఉంటాడు. నాడియా తన కూతురు 'ఆషా'తో కలిసి జీవిస్తూ ఉంటుంది. ఇక బెర్నార్డ్ మాత్రం 'పౌలో బ్రాగా' స్థావరంలో బందీగా ఉంటాడు. బెర్నార్డ్ తో పౌలో మైండ్ కంట్రోల్ ప్రోగ్రామ్ ను తయారు చేయిస్తూ ఉంటాడు. ఒక వ్యక్తి మెదడులో మైక్రో చిప్ ను అమర్చి, తన ఆదేశాలను ఆ వ్యక్తి పాటించేలా చేయడమే ఆ ప్రోగ్రామ్ ఉద్దేశం. అలా తయారు చేసిన వ్యక్తితో ఒక దేశ అధ్యక్షుడిని చంపించాలానే ఆలోచనలో పౌలో ఉంటాడు. అలాంటి పరిస్థితులలో అక్కడి నుంచి బెర్నార్డ్ తప్పించుకుంటాడు. అలా తప్పించుకున్న బెర్నార్డ్, మాజీ సీఐఏ ఆఫీసర్ 'హచ్ జిమ్' ఆశ్రయాన్ని పొందుతాడు. హచ్ కూడా పౌలో పై ప్రతీకారం తీర్చుకునే ఉద్దేశంతో ఉంటాడు. అతని సాయంతో తన మిగతా టీమ్ సభ్యులను కలుసుకునే దిశగా బెర్నార్డ్ ముందుకు వెళతాడు. తన టీమ్ ను చేరుకున్న నాడియా ఏం చేస్తుంది? తన తల్లి చేసిన ద్రోహానికి ప్రతిగా మేసన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడు? మాంటికోర్ నుంచి మానవాళిని కాపాడటం కోసం వాళ్లు ఏం చేస్తారు? అనేది కథ. మెదడులో అమర్చబడిన మైక్రో చిప్ కారణంగా, తన ఆదేశాలను పాటిస్తూ మానవాళిపై విరుచుకుపడే హంతకులను తయారు చేయించడానికి పౌలో రంగంలోకి దిగడంతో ఈ సిరీస్ మొదలవుతుంది. గతంలో చెల్లాచెదురైపోయిన 'సిటాడెల్' ఏజెంట్లు, నిదానంగా కోలుకుని తిరిగి ట్రాక్ లో పడుతూ ఉండటంతో ఈ కథ జోరందుకుంటుంది. 'సిటాడెల్' టీమ్ అంతా ఒక దగ్గరికి చేరుకున్న దగ్గర నుంచి ఉత్కంఠభరితంగా మారుతుంది. 'సిటాడెల్'కి సంబంధించిన ఏజెంట్లకి ఎదురయ్యే ప్రమాదకరమైన సంఘటనలు, వాటి బారి నుంచి వాళ్లు బయటపడే తీరు ఆడియన్స్ లో ఆసక్తిని రేకెత్తిస్తూ ఉంటుంది. తమ ఆపరేషన్ కి అవసరమైన 'ఎడిసన్' ను పట్టుకోవడానికి సిటాడెల్ ఏజెంట్లు ప్లాన్ చేసిన తీరు బాగుంది. అయితే మొదటి మూడు ఎపిసోడ్స్ తరువాత కథ కాస్త నిదానంగా నడుస్తూ వెళుతుంది. మేసన్ .. అతని తల్లికి సంబంధించిన సన్నివేశాలను, సంభాషణలతో సాగదీసిన భావన కలుగుతుంది.'సిటాడెల్' మొదటి సీజన్ .. భారీతనమే ప్రధానమైన ఆకర్షణగా నిలిచింది. అందుకు ఎంత మాత్రం తగ్గని నిర్మాణ విలువలతో ఈ సిరీస్ ఆకట్టుకుంటుంది. కథా పరంగా ట్విస్టులు ఉన్నప్పటికీ, అవి కొత్తగా ఏమీ అనిపించవు. యాక్షన్ సినిమాలను ఇష్టపడేవారిని అలరించే రీతిలోనే యాక్షన్ సీక్వెన్స్ ఆకట్టుకుంటాయి. కథలో ఎమోషన్స్ కి పెద్దగా ఛాన్స్ ఇవ్వలేదు .. ఉన్న కొద్ది ఎమోషన్ కనెక్ట్ కాలేదు. పౌలో పాత్రను ఒక రేంజ్ లో పరిచయం చేశారు. తనదైన ప్రత్యేకమైన నేర సామ్రాజ్యాన్ని స్థాపించిన పౌలో, దేశ అధ్యక్షులను టార్గెట్ చేసే స్థాయిలో చక్రం తిప్పుతుంటాడు. అయితే ఆ తరువాత చోటుచేసుకునే సన్నివేశాలు ఆ పాత్ర స్థాయిని తగ్గించినట్టుగా అనిపిస్తుంది. అతను బంధించబడిన దగ్గర నుంచే కథ కాస్త నీరసించినట్టు కనిపిస్తుంది. నటీనటుల నటన మెప్పిస్తుంది. ఫొటోగ్రఫీ .. నేపథ్య సంగీతం .. ఎడిటింగ్ పనితీరు బలంగానే కనిపిస్తుంది. ఇది స్పై థ్రిల్లర్ కావడం వలన, అందుకు తగినట్టుగానే ఛేజింగులు .. యాక్షన్ సీన్స్ ఆకట్టుకుంటాయి. కథ రొటీన్ గా అనిపిస్తుంది. కథనం నిదానంగా సాగుతుంది. అభ్యంతరకరమైన సన్నివేశాలు .. సంభాషణలు ఉన్నాయి. అందువలన నలుగురితో కలిసి చూడటం కాస్త ఇబ్బందినే కలిగిస్తుంది.

# జర్నలిస్టుల నిజాయితీనే 'ఆపరేషన్ అరుణారెడ్డి'

## ప్రెస్ మీట్‌లో పోసాని కృష్ణమురళి



ప్రముఖ రచయిత, నటుడు మరియు దర్శకుడు పోసాని కృష్ణమురళి ప్రధాన పాత్రలో నటిస్తూ, దర్శకత్వ బాధ్యతలు చేపట్టిన తాజా చిత్రం "ఆపరేషన్ అరుణారెడ్డి". ఈ సినిమాకు సంబంధించి హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన చిత్ర విశేషాలను పంచుకున్నారు. సమాజంలో జర్నలిస్టులు నిజాయితీగా వ్యవహరిస్తే వ్యవస్థ ఎంతటి సానుకూల మార్పులకు లోనవుతుందనే ప్రధాన ఇతివృత్తంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు ఆయన వెల్లడించారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, మాటలు, పాటలు, ఎడిటింగ్‌తో పాటు నిర్మాణ బాధ్యతలను కూడా పోసాని స్వయంగా వహించడం విశేషం.ఈ సందర్భంగా పోసాని కృష్ణమురళి మాట్లాడుతూ, ఈ సినిమా కేవలం ఒక వర్గానికో లేదా రాజకీయ పార్టీకో సంబంధించింది కాదని స్పష్టం చేశారు. ఇందులో అరుణారెడ్డి అనే పవర్ ఫుల్ జర్నలిస్ట్ పాత్రలో హిందోళ చక్రవర్తి నటించారని, రాజకీయాల్లో ప్రజా సేవ కోసం వచ్చేవారు ఎవరు, స్వార్థ ప్రయోజనాల కోసం వచ్చేవారు ఎవరు అనే అంశాలను ఆమె పాత్ర ద్వారా ప్రజలకు వివరించడం జరిగిందని పేర్కొన్నారు. ఒక నిజాయితీ గల జర్నలిస్టుకు రాజకీయ కుట్రల వల్ల ఆపద కలిగినప్పుడు, ఒక ఆదర్శవంతమైన ముఖ్యమంత్రి ఆమెకు ఎలా అండగా నిలిచారు అనే అంశం కథలో కీలకంగా ఉంటుందని చెప్పారు. ఈ ముఖ్యమంత్రి పాత్రలో బీజేపీ నేత, ఎంపీ రఘునందన్ రావు నటించారని, ఆయన నటన సినిమాకు అదనపు బలాన్ని ఇస్తుందని తెలిపారు.తన సుదీర్ఘ సినీ కెరీర్‌లో వందకు పైగా చిత్రాలకు పనిచేసిన అనుభవంతో, ఈ సినిమాకు దేశంలోనే వన్ ఆఫ్ ది బెస్ట్ స్క్రీన్ ప్లే అందించానని పోసాని ధీమా వ్యక్తం చేశారు. సినిమా ఆరంభం నుండి ముగింపు వరకు ప్రేక్షకులు ఊహించని మలుపులతో సాగుతుందని, ఎక్కడా అశ్లీలత గానీ, బూతు మాటలు గానీ లేకుండా కుటుంబమంతా కలిసి చూసేలా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దానని చెప్పారు. రాజకీయ నాయకుల పట్ల తనకు వ్యక్తిగత ఇష్టాయిష్టాలు ఉన్నప్పటికీ, ఏ పార్టీలోనూ తనకు సభ్యత్వం లేదని, కేవలం ప్రజలకు మేలు చేస్తారని నమ్మిన వ్యక్తులకు మాత్రమే తాను మద్దతు తెలుపుతూ వచ్చానని ఆయన ఈ సందర్భంగా వివరించారు.

చిత్ర కథానాయిక హిందోళ చక్రవర్తి మాట్లాడుతూ, పోసాని వంటి సీనియర్ టెక్నీషియన్ వద్ద పనిచేయడం వల్ల నటనతో పాటు క్రమశిక్షణను కూడా నేర్చుకున్నానని తెలిపారు. అరుణారెడ్డి పాత్ర భావోద్వేగాలతో కూడిన అత్యంత శక్తివంతమైన పాత్ర అని, నేటి సమాజానికి ఇలాంటి పాత్రలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. 3 ఇడియట్స్ మూవీస్ సమర్పణలో, యుపి సినిమా లైన్స్ మరియు కుసుమ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్లపై రూపొందుతున్న ఈ చిత్రంలో కాజల్ శర్మ, ఆయేషా ఖాన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సుధాకర్ ఛాయాగ్రహణం అందించగా, మహదేవ్ ఏలేందర్ సంగీతాన్ని సమకూర్చారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందిన ఈ చిత్రం త్వరలోనే విడుదలకు సిద్ధమవుతోంది.

# నితిన్ కొత్త సినిమా షురూ



గత కొంతకాలంగా కెరీర్‌లో మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నారు హీరో నితిన్. ఈ నేపథ్యంలో ఆయన తాజా చిత్రం బుధవారం లాంఛనంగా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి నారి సిరిసవాడ, సోమశేఖర్ టి సంయుక్త దర్శకత్వం వహిస్తున్నారు.

రితికా నాయక్ కథానాయికగా నటిస్తున్నది.విభిన్న కథాంశంతో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నామని, ఈ నెల రెండోవారం నుంచి చిత్రీకరణ మొదలుపెడతామని మేకర్స్ తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన ఇతర నటీనటుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. ఈ చిత్రానికి కెమెరా: అనిత్ మదాడి, సంగీతం: సురేష్ బొబ్బిలి, ఆర్ట్: జానీ షేక్, నిర్మాణ సంస్థ: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్, నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య.

## శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిని మరింత ఆధునీకరించేందుకు ప్రణాళికలు సిద్ధం ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఎమ్మెల్యే సతీమణి రిషితా రెడ్డి స్వయంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి, అక్కడ అందుతున్న వైద్య సేవలను స్వయంగా పర్యవేక్షించడం ఒక సానుకూల పరిణామం. ప్రజారోగ్యంపై ప్రజాప్రతినిధులు నేరుగా దృష్టి పెట్టినారు ఆసుపత్రిలో నిర్ణీత సమయానికి వైద్యులు, నర్సులు మరియు ఇతర సిబ్బంది అందుబాటులో ఉన్నారా లేదా అని తనిఖీ చేయడం.మందుల లభ్యత రోగులకు అవసరమైన మౌలిక మందులు ఆసుపత్రిలోనే ఉచితంగా దొరుకుతున్నాయా బయట కొనుక్కోవాల్సిన పరిస్థితి ఉందా అనే వివరాలు తెలుసుకున్నారు ఆసుపత్రి ప్రాంగణం, వార్డులు మరియు మరుగుదొడ్లు శుభ్రంగా ఉన్నాయా లేదా అని పర్యవేక్షించడం.రోగులతో ముఖాముఖి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న భోజనం మరియు వైద్య రోగులతో ముఖాముఖి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి,వారికి అందుతున్న భోజనం మరియు వైద్య సేవలపై ఫీడ్బ్యాక్ తీసుకోవడం.పరికరాల నిర్వహణ స్కాన్ మిషన్లు, ఎక్స్-రే మరియు ఇతర వైద్య పరికరాలు సకల స్థితిలో ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకోవడం.ఈ తనిఖీ సమయంలో ఏవైనా లోపాలు కనిపిస్తే, వాటిని వెంటనే సరిదిద్దాలని అధికారులను ఆదేశించే అవకాశం ఉంటుంది. దీనివల్ల సామాన్య ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెరుగుతుంది శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఈరోజు ఆసుపత్రి యంత్రాంగంతో కలిసి క్షేత్రస్థాయిలో తనిఖీ చేశాను. ఆసుపత్రికి అవసరమైన నూతన వైద్య పరికరాలు మరియు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను నిశితంగా పరిశీలించడం జరిగింది.ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఎమ్మెల్యే సతీమణి రిషితా రెడ్డి.ఎమ్మెల్యే మాట్లాడుతూ:గతంలో మా నాన్నగారు బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి ఈ ఆసుపత్రిని ఎంతో అభివృద్ధి చేసి ప్రజలకు చేరువ చేశారు.వారి స్ఫూర్తితో నేడు ప్రభుత్వ నిధులతో పాటు, సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) కింద లాంకో, పుష్పిత్ స్టీల్ రాక్‌మెన్ వంటి కంపెనీల సహకారంతో ఆసుపత్రిని మరింత ఆధునీకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాము.సుమారు రూ. 75 లక్షల అంచనాతో అభివృద్ధి పనుల కోసం ఆయా కంపెనీలకు ప్రతిపాదనలు అందజేశాను. రానున్న రోజుల్లో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా మెరుగైన వసతులతో పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇస్తున్నాను. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని పంచుకున్నాము.

## 2కె మారథాన్ రన్‌కు విశేష స్పందన




**మేడ్చల్( ప్రశ్న న్యూస్ )**మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపాలిటీలో నిర్వహించిన 2కె మారథాన్ రన్ కు విశేష స్పందన లభించింది. స్వీయ గణన విధానంపై అవగాహన కల్పించేందుకు ఓకే మారథాన్ రన్ ను నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన గణన ) ప్రకారం స్వీయ గణన ను ప్రజలలో అవగాహన కల్పించడం కోసం 2ని మారథాన్ రన్ ఎల్లంపేట మున్సిపల్ పరిధిలో చైర్ పర్సన్ శ్రీదేవి, కమిషనర్ ఎన్ కృష్ణారెడ్డి ఆద్వర్యములో 2 కే మారథాన్ రన్ నిర్వహించారు. ఎల్లంపేటలో వివేకానంద విగ్రహం నుండి ఎల్లంపేట బస్టాప్ వరకు 2ని మారథాన్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రములో కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు, డ్వాక్రా సంఘ మహిళాలు, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా గన్నీ బస్తాలు

# సరఫరా చేయాలి

**- మొత్తం వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలి**

**- రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉడుత రవిందర్**



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** రైతులకు సరిపడా గన్నీ బస్తాలు సరఫరా చేసి, మొత్తం వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉడుత రవిందర్ డిమాండ్ చేశారు.మేడ్చల్ మండలం పూడూరు గ్రామంలోని సహకార సంఘంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి ద్వారా వివరాలు సేకరించారు. అనంతరం రావల్ కోల్ గ్రామంలో ధాన్యాన్ని ఆరబోసిన రైతులను కలిసి ధాన్యం అమ్ముకోవడంలో రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ ఇక్కడి రైతులకు సరిపడా గన్ని సంచులు సరైన సమయంలో అందడం లేదని తమ దృష్టికి వచ్చిందని వెల్లడించారు. అదేవిధంగా సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయలు రైతులకు బోనస్ ఇస్తున్నామని ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని . కానీ ఒక్క పూడూరు సహకార సంఘం పరిధిలోనే గత సంవత్సరం ఈ సీజన్ లో అమ్మకాలు చేపట్టిన 250 మంది రైతులకు 19,812 బస్తాల సన్న ధాన్యానికి ఇప్పటికీ బోనస్ ఇవ్వకుండా ప్రభుత్వం మొండిచేయి చూపిందని ఆరోపించారు. డబ్బులు రావడం కూడా ఆలస్యం కావడం, ఈ సంవత్సరం కూడా బోనస్ రాదేమో అనే నిరశక్తత తరుగుకు, మట్టికి, బ్యాగుకు కటింగ్ పేరుతో 2 కిలోల వరకు తీస్తున్నారని విమర్శించారు . దీంతో రైతులు ప్రైవేట్ మిల్లులకు ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు.ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై ద్వారా 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనే లక్ష్యాన్ని పెట్టుకొని ఇప్పటికీ కేవలం 15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించినట్టు స్వయంగా మంత్రి చెప్తున్నారన్నారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా వరి కోతలు ముమ్మరం అవుతున్న క్రమంలో ప్రభుత్వం గన్ని బ్యాగులతోపాటు ఇతర అన్ని రకాల ఏర్పాట్లు వెంటనే చేసి, కొనుగోల్లు వేగం పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో జీఎంపీస్ జిల్లా కార్యదర్శి ఎక్కలదేవి కొమురయ్య, రైతు సంఘం మరియు జీఎంపీస్ జిల్లా నాయకులు స్థానిక రైతులు సానం మల్లేష్ యాదవ్, ఇట్టబోయిన అనిల్ యాదవ్ రఘువీర్ సింగ్‌నరసాపురం శ్రీనివాస్, సల్ల మల్లేష్, విట్టల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బోలబోయిన మల్లేష్, లింగం నాయక్, కొక్కొండ అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి మెరుగైన

# రహదారి సౌకర్యం ఎమ్మెల్యే బొజ్జల




**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించడం జరిగినది గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరచడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇటీవల ఆయన పలుచోట్ల కొత్త రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు మరియు భూమి పూజలు ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడమే రోడ్ల నిర్మాణం మారుమూల గ్రామాలను ప్రధాన రహదారులతో అనుసంధానించడానికి ప్రాధాన్యత ఇవ్వడం రోడ్లు గ్రామాల్లోని అంతర్గత వీధుల్లో వర్షపు నీరు నిలవకుండా సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టడం గ్రామంలో లేదా ఏదైనా నిర్దిష్ట ప్రాంతంలో రోడ్డు సమస్య గురించి మరి అడిగి తెలుసుకుంటున్నారు మన లక్ష్యం.ఈరోజు ఏర్పేడు మండలం పాపానాయుడుపేట నుంచి మత్రిమంద వరకు రూ. 90 లక్షల అంచనా వ్యయంతో, 700 మీటర్ల పొడవున నిర్మించనున్న సి.సి. (జ.జ.) రోడ్డు పనులకు భూమి పూజ నిర్వహించడం జరిగింది.ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నాణ్యతా ప్రమాణాలతో ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి,ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించాను. నియోజకవర్గ అభివృద్ధి కోసం మరిన్ని మౌలిక సదుపాయాల కల్పనకు మేము నిరంతరం కృషి చేస్తూనే ఉంటాం. మన శ్రీకాళహస్తిని ప్రగతి పథంలో ముందుకు తీసుకుపోతాం.

## పంటలు పండించిన రైతులకు

# కన్నీళ్లు మిగిల్చిన కాంగ్రెస్ ప్రభుత్వం : బీజేపీ

**- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్‌లో బీజేపీ ఆధ్వర్యంలో రైతుల నిరసన, ధర్నా**



**గజ్వేల్ (ప్రశ్న న్యూస్)**సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ సమీకృత మార్కెట్‌లో బీజేపీ నాయకులు, రైతులు కలిసి పొద్దుతిరుగుడు పంటలు మరియు వరి ధాన్యాల కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ నిరసన, ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా గజ్వేల్ మున్సిపల్ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, బీజేపీ కిసాన్ మోర్చా కార్యదర్శి మార్కంటి ఏగొండ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని విమర్శించారు. “ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం దేశంలో బాగుపడినట్టు లేదు” అంటూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ అధికారులకు వినతిపత్రం అందజేశారు.రైతులు పండించిన పొద్దుతిరుగుడు గింజలు, వరి ధాన్యాలను మార్కెట్‌కు తీసుకువచ్చి నెలలు గడుస్తున్నా కొనుగోలు చేయడం లేదని, గింజలకు మొలకలు కూడా వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వరికి కనీస మద్దతు ధర ఇవ్వలేమని చెప్పడంతో రైతులు పొద్దుతిరుగుడు పంటలను సాగు చేశారని, ఇప్పుడు ఆ పంటలను కూడా కొనుగోలు చేయక రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని బీజేపీ నాయకులు ఆరోపించారు.గత రెండు సంవత్సరాలుగా రైతుల సమస్యలు పెరుగుతున్నాయని, యూరియా కోసం కూడా రైతులు చెప్పులు లైన్‌లో పెట్టి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గజ్వేల్ మార్కెట్‌లో వేల టన్నుల పొద్దుతిరుగుడు గింజలు నిల్వ ఉండగా, వాటికి మొలకలు వస్తున్నాయని, నెల రోజులుగా రైతులు వాటికి కాపలా కాస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పొద్దుతిరుగుడు, వరి ధాన్యాలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రైతుబంధు, రైతు భరోసా అందకపోయినా అప్పులు తెచ్చి రైతులు పంటలు పండిస్తున్నారని, పంట బాగా వచ్చినా కొనుగోలు లేక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. రైతుల గోసకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందేనని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రొట్టెల దాసు, సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, చెప్యాలా వెంకటరెడ్డి, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్, కొనే రాజశేఖర్ రెడ్డి, కరుణాకర్, పవన్ కుమార్, తల్లారి రాజు, జోడు ప్రకాష్, నరేష్, సత్యనారాయణ బాబు తదితరులు మరియు రైతులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో గాలివాన బీభత్సం - కుప్పకూలిన కోళ్ల ఫారం



**గజ్వేల్ (ప్రశ్న న్యూస్)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం దాతర్‌పల్లి గ్రామంలో సంభవించిన భారీ సుడిగాలి, అకాల వర్షం తీవ్ర బీభత్సాన్ని సృష్టించింది. ఈ ప్రకృతి ప్రకోపానికి గ్రామానికి చెందిన రైతు తోట బాలకృష్ణకు చెందిన కోళ్ల ఫారం పూర్తిగా ధ్వంసమై, భారీ ఆస్తి నష్టం వాటిల్లింది. అకాల వర్షం మరియు ఈదురుగాలుల వల్ల కోళ్ల ఫారం పైకప్పులు ఎగిరిపోయాయి. దాదాపు 11 వేల కోళ్ల సామర్థ్యం కలిగిన ఈ ఫారంలో షెడ్డు రేకులు, లోపలి సామాగ్రి మరియు ఇతర వసతులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. సుమారు 80 శాతం మేర ఫారం ధ్వంసమైందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత రైతు తోట బాలకృష్ణ మాట్లాడుతూ కష్టపడి నిర్మించుకున్న కోళ్ల ఫారం ఒక్కసారిగా గాలివానకు నేలమట్టం కావడంతో కోలుకోలేని దెబ్బ తగిలిందని వాపోయారు. సుమారు 11 వేల కోళ్లను పెంచే సామర్థ్యం ఉన్న తన షెడ్డులో రేకులు ఎగిరిపోవడమే కాకుండా, లోపలి ఖరీదైన పరికరాలు కూడా పనికిరాకుండా పోయాయని తెలిపారు. లక్షల రూపాయల పెట్టుబడితో నడుపుతున్న ఈ ఫారం ప్రకృతి వైపరీత్యం వల్ల చిన్నాభిన్నమైంది. ప్రభుత్వం, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, నష్ట పరిహారం అందించి ఆదుకోవాలన్నారు.

## కోనాయిపల్లిలో

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గజ్వేల్ (ప్రశ్న న్యూస్)** సిద్దిపేట జిల్లా కుకునూరు మండలం కోనాయిపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , సర్పంచ్ మంజుల రాములు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, రైతు సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ధ్యేయం అని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సమ్మయ్య, సీనియర్ నాయకులు నాయిని అంజయ్య ప్రభాకర్ రెడ్డి విక్రమ్ సాయి రెడ్డి కృష్ణ ఆనందం రాఘవరెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ రామస్వామి సీసీ కనకయ్య, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## దాడులతో ప్రజాస్వామ్యాన్ని అణిచి వేయలేరు

**- బీఆర్ఎస్ నాయకులపై దాడులు పిరికితనానికి నిదర్శనం**

**- రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టే కుట్రలు సాగవు**

**- దాడులకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి**

**- బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు, నీలోజిపల్లి సర్పంచ్ : అనుముల భాస్కర్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయం, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కారుపై గురువారం భాజపా కార్యకర్తలు చేసిన దాడిని బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు, నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో రాజకీయ విభేదాలు సహజమని, అయితే వాటికి హింసాత్మక దాడులతో సమాధానం చెప్పడం అత్యంత దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ నాయకులను భయపెట్టేందుకు కొందరు కావాలనే అశాంతి వాతావరణం సృష్టిస్తున్నారని ఆరోపించారు. విమర్శలకు ప్రతివిమర్శలతో సమాధానం చెప్పాల్సింది పోయి దాడులకు దిగడం పిరికితనానికి నిదర్శనమని మండిపడ్డారు. కరీంనగర్‌ను రాజకీయ కక్షసాధింపుల కేంద్రంగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దాడులకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని దాడులతో అణిచివేయాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## దాతర్ పల్లి లో ఇందిరమ్మ ఇళ్లు

## ప్రారంభించిన డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) సొంతింటి కల ఇందిరమ్మ ఇల్లుతో సహకారం అవుతుందని డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి అన్నారు గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం దాతర్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి మాట్లాడుతూ , పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని, సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతో సహకారం అవుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా నెరవేరుస్తూ, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుస్తూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీకి ప్రతిఒక్కరు అండగా ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, సెక్రటరీ ,పాలకవర్గం సభ్యులు, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి, గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జూపల్లి కరుణాకర్, సీనియర్ నాయకులు లక్ష్మణ్ మల్లికార్జున్, శ్రీకాంత్ సత్యనారాయణ, భద్రప్ప కరుణాకర్, రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చీడపీడల నివారణకు సేంద్రియ సాగు ఉత్తమం

**- సేంద్రియ సాగుతో నాణ్యమైన దిగుబడులు**

**- వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు : డాక్టర్ జె.సురేష్, డాక్టర్ ఎం.శ్రీజ**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం,కోరెం గ్రామంలో గురువారం నిర్వహించిన “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు” కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సిరిసిల్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ జె.సురేష్, డాక్టర్ ఎం.శ్రీజ రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ జె.సురేష్ మాట్లాడుతూ సేంద్రియ పద్ధతుల్లో సాగు చేయడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు లభిస్తాయని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం వల్ల నేల సారం పెరగడంతో పాటు భౌతిక లక్షణాలు మెరుగుపడి, చీడపీడల సమస్య కూడా తగ్గుతుందన్నారు. రైతులు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న సన్న రకాల వరి సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా ఆర్ఎన్ఆర్-15048, కేఎన్ఎం-1638, హెచ్ఎంటీ సోనా, జైశ్రీరామ్ వంటి రకాలు సాగు చేస్తే అధిక ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు.అనంతరం డాక్టర్ ఎం.శ్రీజ మాట్లాడుతూ జీరో టిల్లేజ్ పద్ధతిలో వరి మాగాణిలో మొక్కజొన్న, పెసర, మినుము పంటలను సాగు చేయడం ద్వారా సాగు ఖర్చు తగ్గి రైతులకు మంచి లాభాలు వస్తాయని వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు బి.అనిల్ కుమార్, పి.శ్రీధర్, గ్రామ సర్పంచ్ జంపుక మాధవి - ఆనంద్, ఉప సర్పంచ్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి
# వ్యాపార నిర్వహణ

## అధికారుల పట్ల స్థానికుల ఆగ్రహం

- నోటీసులకే పరిమితమా.. చర్యలు శూన్యమా.? - అక్రమ కట్టడాలపై అధికారుల 'మామూలు' నిర్లక్ష్యం
- అధికారుల అండతోనే అక్రమ నిర్మాణాలు.? నాగారంలో ముదిరిన కబ్జా వివాదం
- కబ్జాదారుల గుండెల్లో నిద్రపోతున్న దుర్గం శ్రీనాథ్ గౌడ్: ప్రభుత్వ భూమి కోసం రాజీలేని పోరాటం







**నాగారం( ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ లో ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి. తాజాగా సర్వే నంబర్ 354లో ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న సుమారు 100 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఒక వ్యక్తి కబ్జా చేసి, ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మూడు అంతస్తుల భవనాన్ని నిర్మించి వ్యాపారం చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో వాణిజ్య సముదాయం (శ్రీ బాలాజీ మహేష్ మిఠాయి భండార్) నడుపుతూ, పైన అదనంగా రెండు అంతస్తులను ఎటువంటి పర్మిషన్లు లేకుండా నిర్మించినట్లు శ్రీనాథ్ గౌడ్ ఆరోపించారు. ఈ అక్రమ నిర్మాణంపై రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా, వారు నోటీసులు ఇచ్చి చేతులు చేతులు దులుపుకుంటున్నారు. వచ్చామా 2 రంధ్రాలు కొట్టామా పెళ్లామా అన్నట్టు వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణదారుడు తర్వాత యధావిధిగా మళ్లీ నిర్మాణం జరుపుకుంటున్నారు. అధికారులు ఈ అక్రమ నిర్మాణంపై కఠిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్, హైడ్రా అధికారులు స్పందించి ఈ అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి, ఆ స్థలాన్ని అంగన్వాడీ కేంద్రం లేదా బస్తీ దవాఖాన వంటి ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించాలని ఈ అక్రమ నిర్మాణం పై పోరాడుతున్నటువంటి దుర్గం శ్రీనాథ్ గౌడ్ కోరుతున్నారు. దుర్గం శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ రెండేళ్లుగా ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ఆధారాలతో సహా పోరాటం చేస్తున్న అని అన్నారు. కబ్జాదారుల నుండి బెదిరింపులు ఉన్నా భయపడకుండా, సర్వే నంబర్ 354లోని అక్రమాలను ఎండగాడుతున్నారు. తన స్వార్థం కోసం కాకుండా, ఆ స్థలాన్ని అంగన్వాడీ లేదా బస్తీ దవాఖానా వంటి ప్రజా అవసరాలకు వాడాలని డిమాండ్ చేస్తున్నారు. కలెక్టర్, మున్సిపల్ అధికారులు, హైడ్రా వరకు ఈ విషయాన్ని తీసుకెళ్లి, వ్యవస్థలో కదలిక తెచ్చే పోరాటం చేస్తానని అన్నారు. అధికారులు కేవలం నోటీసులకే పరిమితం కావడాన్ని ప్రశ్నిస్తూ, వారి నిర్లక్ష్యాన్ని శ్రీనాథ్ గౌడ్ బహిర్గతంగానే ప్రశ్నిస్తున్నారు. గత రెండేళ్లుగా ఈ సమస్యపై పోరాడుతున్నా ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం వెనుక భారీ స్థాయిలో అవినీతి జరిగి ఉండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ స్పందించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరారు.

# నింబోలి అడ్డలో అక్రమ సెల్లార్ కలకలం

- ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదుటే నిర్మాణ నిబంధనలకు బైబై - టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతికి నిదర్శనంగా అక్రమ సెల్లార్లు
- టౌన్ ప్లానింగ్ అధికారుల ఆస్తులపై ఏసీబీ దాడులు చేయదా.? - అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం బెస్ట్ సీజ్ చేయడం వేస్ట్



**మలక్ పేట (ప్రశ్న న్యూస్)** కాచిగూడ సర్కిల్ పరిధిలో మరో భారీ అక్రమ నిర్మాణం వెలుగులోకి వచ్చింది. నింబోలి అడ్డ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదుట నిర్మితమవుతున్న భారీ అక్రమ సెల్లార్‌పై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చాలావరకు అనుమతులు మించిపోయి అక్రమ అంతస్తులు నిర్మిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు, డిప్యూటీ కమిషనర్ల మౌనం వహించడంపై అనేక అనుమానాలకు తావిస్తోంది. మున్సిపల్ కమిషనర్ల నిర్లక్ష్యంతో హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాల దందా రోజురోజుకూ విస్తరిస్తున్నా, వాటిని అరికట్టాల్సిన అధికార యంత్రాంగం మాత్రం చేతులెత్తేసిందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కాచిగూడ సర్కిల్ పరిధిలోని నింబోలి అడ్డ చదర్ఘట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదుట పక్కింటి నెంబర్ 3-1-325/3 నిర్మాణంలో ఉన్న భారీ అక్రమ సెల్లార్ భవనం ఇప్పుడు స్థానికంగా హాట్ టాపిక్‌గా మారింది. ప్రజల ఫిర్యాదులు, స్థానిక సంఘాల ఆందోళనలు, మీడియా ప్రశ్నలు వచ్చినా టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించకపోవడం తీవ్ర చర్చకు దారితీసింది. స్థానికుల ఆరోపణల ప్రకారం, భవన యజమాని అనుమతులకు విరుద్ధంగా సెల్లార్ నిర్మిస్తున్నాడని చెబుతున్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు అతి సమీపంలోనే నిర్మాణం కొనసాగుతున్నా ఎలాంటి తనిఖీలు లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

### అధికారులకు మామూళ్లు ఇచ్చాం మమ్ములను ఎవరు ఏం చేయలేరు..

అధికారులకు కావలసింది ఇచ్చాం,మమ్మల్ని ఎవరు ఏం చేయలేరు" అంటూ నిర్మాణదారుడు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యాఖ్యలే ఇప్పుడు టౌన్ ప్లానింగ్ శాఖ పనితీరుపై పెద్ద ప్రశ్నార్థకంగా మారాయి.ప్రజల ఫిర్యాదులను పట్టించుకోని టౌన్ ప్లానింగ్ విభాగ అధికార యంత్రాంగం అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన సెక్షన్ ఆఫీసర్, ఏసిపి మౌనంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి."లంచాల రాజ్యం నడుస్తోంది" అంటూ స్థానికుల నుండి మండిపాటు కూల్చివేతలు చేయకుండా కేవలం నోటీసులతో కాలయాపన చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.నగరంలో పార్కింగ్ సమస్యలు, ట్రాఫిక్ ఇబ్బందులు రోజురోజుకూ పెరుగుతున్న వేళ సెల్లార్ నిబంధనలను ఉల్లంఘించడం మరింత ప్రమాదకరంగా మారుతోంది. ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు లేకుండా నిర్మాణాలు సాగితే భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయినా మున్సిపల్ అధికార యంత్రాంగం స్పందించకపోవడం ప్రజలను ఆగ్రహానికి గురిచేస్తోంది.ఇటీవల జీహెచ్ఎంసీ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలపై కోర్టులు కూడా తీవ్ర వ్యాఖ్యలు చేసిన సందర్భాలు ఉన్నాయి. అయినప్పటికీ కాచిగూడ సర్కిల్‌లో మాత్రం అక్రమ నిర్మాణాలపై చర్యలు కనిపించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు ఫిర్యాదులను పక్కన పెట్టి నిర్మాణదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### సీజ్ చేయడం కాదు, పూర్తిగా కూల్చాలి..

సీజ్ చేయడం వేస్ట్ కూల్చడం బెస్ట్ అంటూ నగరవాసుల డిమాండ్ చేస్తున్నారు. సీజ్ చేయడం అనేది అవినీతిని పెంపొందించే ప్రక్రియ గా మారిందని అక్రమ నిర్మాణాల వల్ల సాధారణ ప్రజల ప్రాణాలకు ముప్పు నిబంధనలు పాటించే భవన యజమానులకు అన్యాయం జరుగుతోందన్న అభిప్రాయం



వ్యక్తమౌతోంది. అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీస్తున్న అధికారుల వ్యవహారం నగరాభివృద్ధి పేరుతో అక్రమ నిర్మాణాలకు అండగా నిలిచే అధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

నింబోలి అడ్డలో జరుగుతున్న ఈ భారీ అక్రమ సెల్లార్ నిర్మాణంపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన సెల్లార్ ను వెంటనే కూల్చివేయాలని కోరుతున్నారు. లేదంటే అక్రమ నిర్మాణాల మాఫియా మరింత రెచ్చిపోయే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# హైడ్రాను తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తాం

- సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి అన్న రంగనాథ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరంలో కబ్జాల నుంచి సుమారు రూ.85 వేల కోట్ల విలువైన భూములను కాపాడామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. ప్రస్తుతం హైడ్రా పరిధిలో రూ.10 లక్షల కోట్ల విలువ చేసే భూములు కబ్జాకు గురైనట్లు తమకు సమాచారం ఉందని ఆయన తెలిపారు. ఆయన గురువారం మిర్యాలగూడలో పర్యటించి, వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైడ్రాను తెలంగాణవ్యాప్తంగా విస్తరిస్తామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. హైదరాబాద్‌లో హైడ్రా కార్యకలాపాలకు ప్రజలంతా ఆకర్షితులయ్యారని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా కావాలని ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. కబ్జాలపై హైడ్రాకు వేలాదిగా ఫిర్యాదులు వస్తున్నాయని ఆయన తెలిపారు. ఆయా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా తాము చర్యలు చేపడుతున్నామని అన్నారు. అందుకే నాలుగు వారాల పాటు ప్రజావాణిని నిలిపివేసినట్లు తెలిపారు. ఇప్పుడున్న దరఖాస్తుల పరిష్కారం కోసమే ప్రజావాణిని రద్దు చేశామని స్పష్టం చేశారు. హైడ్రాకు వ్యతిరేకంగా కొంతమంది కోర్టులను ఆశ్రయిస్తున్నట్లు చెప్పారు.

# దీదీ, మీరు ఓడిపోలేదు

- మమతా బెనర్జీని కలిసిన అఖిలేష్ యాదవ్



కోల్కతా (ప్రశ్న న్యూస్) పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పొందిన తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీని కోల్‌కతాలోని ఆమె నివాసంలో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన, "దీదీ, మీరు ఓడిపోలేదు" అని వ్యాఖ్యానించినట్లు టీఎంసీ అధికార వర్గాలు వెల్లడించాయి. టీఎంసీ అధినేత్రి నివాసంలో మమతతో పాటు ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీని కూడా అఖిలేష్ యాదవ్ కలిశారు. రాష్ట్రంలో బీజేపీపై మీరు చేసిన పోరాటం ఎంతో ప్రశంసనీయమని వారిద్దరితో అఖిలేష్ అన్నట్లు తెలుస్తోంది. అనంతరం అఖిలేష్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ, సాధారణ ప్రజల ఓటు హక్కును బీజేపీ లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ముఖ్యంగా, దళిత, అల్పసంఖ్యాక వర్గాల వారి ఓటు హక్కును లాక్కుంటోందని మండిపడ్డారు. ఈ సమస్య ఇక్కడికే పరిమితం కాలేదని, ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లోనూ ఇదే జరిగిందని ఆరోపించారు. ఓటు హక్కునే లాక్కుంటే, మిగిలిన ఎన్ని హక్కులను బీజేపీ లాక్కోగలదో గుర్తించాలని అన్నారు. ఓటు హక్కు అవకతకలు, ఊహించని ఎన్నికల ఫలితాలకు దారితీశాయని అన్నారు.

## మహిళా స్వయం సహాయక బృందాలకు
# వడ్డీలేని రుణాలు

- రూ.10 లక్షల రుణానికి వడ్డీని ప్రభుత్వమే భరిస్తుందన్న సీతక్క




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మహిళా స్వయం సహాయక బృందాలకు ఇస్తున్న వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. స్వయం సహాయక బృందాలు తీసుకునే రూ.10 లక్షల రుణానికి సంబంధించిన వడ్డీని ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. మహిళా స్వయం సహాయక బృందాలకు ఇచ్చే బ్యాంకు వార్షిక రుణ ప్రణాళికను ఈరోజు ప్రజాభవన్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్వయం సహాయక బృందాల సభ్యులకు రూ.25,228.89 కోట్ల బ్యాంకు రుణాలు ఇచ్చినట్లు సీతక్క తెలిపారు. మహిళా సంఘాల రుణాల వడ్డీ కోసం రూ.2,500 కోట్లు వ్యయం చేస్తామని వెల్లడించారు. 'మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి' అనే నినాదంతో ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. మహిళలు పేదరికం నుంచి బయటపడినప్పుడే అభివృద్ధి పరిపూర్ణమవుతుందని వ్యాఖ్యానించారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా చేసే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని సీతక్క తెలిపారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588